17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 05 ఫిబ్రవరి 2024 | పేజీలు 12

నేడు ప్రతిపక్ష యువ నేత వద్ద కొత్త అవతారాలు

నాడు రూ.కోట్లు విలువైన ఆ మఠం భూముల మేత

## ఆ మఠంలో.. నకిలీ శిష్యుడి

# నయా దందాలు!!



- రూ.కోటి ఇస్తే ఎమ్మెల్యే టికెట్ రిజర్వ్ చేయిస్తానంటూ నయా దందా
- ఇది ఆ మఠం పీఠాధిపతి నకిలీ శిష్యుడి నయా మోసాలు..

మోసపోయేవాడు ఉన్నంతకాలం మోసం చేసే వారికి ఈ సమాజంలో కొదవలేదు. మచ్చుకు కొన్ని ఆధారాలతో నాడు అదే చెప్పాము.. నేడు కూడా అదే చెబుతున్నాము .. రాఘవేంద్ర రాఘవేంద్ర రక్షమాం.. రాఘవేంద్ర రాఘవేంద్ర పాహిమాం..అంటూ ఆ మఠం ఆ పీఠాధిపతి వద్దకు చేరుకున్న ఆ శిష్యుడు నమ్మకస్తుడిగా ఉంటూనే మఠం భూముల్లో నయా దందా చేశాడు. ఇదే విషయాన్ని మేజర్ న్యూస్ పలువురికి అర్ధమయ్యేలా క్లుప్తంగా వివరించింది. ఇది మరవక ముందే ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురు ప్రముఖులను నయవంచన చేస్తున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది.

పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్:

04 పేజీలో



- ఇదో మారు ఎమ్మెల్యేగా అవకాశం కోరుతున్న స్థానికులు, అభిమానులు
- ఇతరులు ఎవరూ వద్దంటూ బహిరంగ సూచనలు
- 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామంటూ ధీమా



## పార్థుడిపై..

# పెను'కొండంత' ఆశలు



04 పేజీలో

గోరంట్ల, మేజర్ న్యూస్: పార్థసా రథి. ప్రజల్లో కొండంత ఆదరణ ఉన్న నాయకుడిగా గుర్తింపు ఉంది. 2019లో వీచిన ఒక్క ఛాన్స్ ఫ్యాన్ సునామీకి ఎందరికో ఓటమి తప్పలేదు. స్థానిక ప్రజలు, అభిమానుల్లో ఉన్న ఆదరణ మాత్రం పెనుగొండ అంతే అని చెప్పవచ్చు. త్వరలో జరగబో యే సార్వత్రిక ఎన్నికలో తెలుగు దేశం అభ్యర్థిగా బీ కే.పార్థసారథి



అభ్యర్థిత్వం వైపే మొగ్గ చుపుతారని నియోజకవర్గంలో అత్యధికమంది కార్యకర్తలు కొండంత ఆశాతో ఎదురుచూస్తున్నారు. పెనుకొండ నియోజకవర్గం సీటును పార్థసారథి తో పాటు సవితమ్మ, కురబ క్రిష్ణమూర్తి లు ఆశిస్తున్నారు. అయితే వారి ముగ్గురిలో అత్యధిక మంది కార్యకర్తలు పార్థుని వైపే మొగ్గు చూపుతుండడం విశేషం. పెను కొండ నియోజకవర్గం పునర్ వ్యవస్తి కరణ జరిగిన తరువా 2014 ఎన్నికలో పార్తుడు ఘనవిజయం సాధించారు. 2019 ఎన్నికల్లో జరిగిన ఓటమి ఓటమే కాదనీ, కేవలం వైసీపీ ప్రలోభాల కారణంగా ఓడిపోవడం జరిగిందని ఆయన అభిమానులు భావిస్తున్నారు. పార్థుడి హయాంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఒక్కటి, రెండు మినహా అన్నీ సమస్యలు పరిష్కరించి అందరి



## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తాం

### నందమూరి వసుంధర

లేపాక్షి మేజర్ న్యూస్:

సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ నందమూరి కుటుంబం లక్ష్యం అని నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. తమ కుటుంబం సినీ రంగానికి అంకితమై పోయిందన్నారు. నందమూరి తారకరామారావు మొదలు ఆయన కుటుంబం పూర్తిగా సినిమాలకే



అంకితమై పోయిందన్నారు. అందులో భాగంగానే నేటి సమాజంలో అంతరించిపోతున్న ప్రాచీన కలలను పరిరక్షించడా నికి ఆయన డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయ ప్రాంగణంలో సాంప్రదాయం నృత్యాలను

మిగతా 3లో

సేవా సంఘం ఆధ్వర్యంలోనే...

## సూర్య దేవాలయ ఆలన, పాలన జరగాలి



### ఉత్తర్వులు వెలువరించిన హైకోర్టు ధర్మాసనం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా, ఉరవ కొండ మండలంలోని సూర్య దేవాలయం ఆలనా, పాలనా బాధ్యతలు ఆలయ జీర్ణోదరణ వ్యవస్థాపకులు శ్రీ కాశీభట్ల అనంతరామ శర్మ, శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి ఆలయ కమిటీ అధ్యక్షులు సి. చిరంజీవి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరగాలని హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు విలువరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చిరంజీవి తెలిపారు.

మిగతా 02

## ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరు మృతి..

### - ముగ్గురికి గాయాలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్లాపురం ప్రాంతంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు కాగా యశ్వంత్ పాల్ శర్మ (45) మృతి చెందాడు. కర్ణాటకలోని కొర్లకుంట గ్రామానికి చెందిన యశ్వంత్ శర్మ పరశురాంపురం పెట్రోలు బంక్‌లో పంపుబాయ్‌గా పని చేస్తున్నాడు. తన బంధువులు ఆహ్వానం మేరకు బసాపురంలో శెట్టిదేవర కార్యక్రమానికి హాజరయ్యాడు. భోజనం ముగించుకుని మండల కేంద్రంలోని తన చిన్నాన్న కూతురిని చూడడానికి బసాపురం నుండి కుందుర్పికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా అల్లాపురం సమీపానికి రాగానే కనుకూరుకు చెందిన మరో ద్విచక్రవాహనం ఒకటికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇష్టత్ శర్మను 108 సహాయంతో పరుశరాంపురం ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం చిత్రదుర్గంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. మరో ద్విచక్ర వాహనంలో గాయపడిన ముగ్గురికి గాయాలైనట్లు సమాచారం. మృతుడికి భార్యతోపాటు ఒక కొడుకు, కూతురు ఉన్నట్టు బంధువులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సింది. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు.

## డీఎస్సీ అభ్యర్థులపై కేసులు పెట్టడం అప్రజాస్వామికం

### - జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మెగా డీఎస్సీ పేరుతో అరకొర పోస్టులను విడుదల చేసి నిరుద్యోగులను దగా చేయడం పై శనివారం అనంతపురంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై కేసులు పెట్టడం అప్రజాసామికమని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము అధికారంలోకి రాగానే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాల 10 నెలలు అవుతున్నప్పటికీ మెగా డీఎస్సీ ఇవ్వకపోగా? కంటి తుడుపు చర్యగా ఎన్నికల ముందు హడావుడిగా కేవలం 6100 పోస్ట్ కు నోటిఫికేషన్ ఇచ్చి డీఎస్సీ అభ్యర్థులందరిని సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దగా చేశారని ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా తెచ్చిన జీవో 117 తక్షణమే రద్దు చేయాలన్నారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది డీఎస్సీ విద్యార్థులు నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియక ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటున్నారని, నిరుద్యోగ డీఎస్సీ విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని జయరాం రెడ్డి డిమాండ్ చేశారు

## నాలుగేళ్లుగా నీటి బిల్లుల కోసం ఎదురుచూపులు

- అప్పులు చేసి ట్యాంకర్లతో నీటిని తోలి ప్రజల దాహార్తిని తీర్చాం
- బిల్లులు చెల్లిం చాలని వేడుకుంటున్న కాంట్రాక్టర్లు



**నల్లమాడ ,మేజర్ న్యూస్ :** ప్రజల తాగునీటి ఇబ్బందులు గురవు తున్న సమయంలో ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని సరపరా చేసేందుకు 2018 -19 సంవ త్సరంలో పంచా యతీ తీర్మానాల ద్వారా నీటి సరఫరా చేయడం జరిగింది. నాలుగున్నర సంవత్సరాల కాలం అయిన నేటికీ బిల్లులు కాంట్రాక్టర్లకు రాకపోవ డం చేత తాగునీటిని సరఫరా చేసినందుకు అప్పుల పాలయ్యా మని పలువురు కాంట్రాక్టర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అప్ప ట్లో అధికారుల ప్రత్యేక పాలన సమయంలో అధికారుల ఆదేశాల తో మంచినీటిని ప్రజ లకు అందించి దా హార్తిని తీర్చడం జరిగిం దన్నారు. అయితే మంచినీళ్లు తోలి సమ యంలో ట్యాంకర్లు నీటి ని నింపడానికి అప్పు లు చేసి నీళ్లు నింపు కొని ప్రజలకు నీటి సమస్య లేకుండా తీర్చి నందుకు ఇంతవరకు బిల్లులు రాకపోవడం చేత బ్యాంకుల్లో బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పులు చేసి మంచి నీటి సమస్యను తీర్చ డంతోనే తమకు ఈ దుస్థితి నెలకొన్నట్లు కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి నీళ్లు తోలి ప్రజ ల దాహుర్తి తీర్చినం దుకు అధికారులు ప్రభుత్వం మాకు మంచి గుణపాఠం నేర్పిందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సుమారు రెండు కోట్ల వరకు నీటి బిల్లులు రావాల్సి ఉంది. ఈ బిల్లుల కోసం బుక్కపట్నం, పెనుగొండ, అనంత పురం పిఎఓ కార్యాల యాల వద్దకు వెళ్లి బిల్లుల కోసం కాళ్లు అరిగేలా తిరిగిన ప్రయో జనం లేకుండా పోయిందని, గత మూడు నెలల క్రితం నిధులు మంజూర య్యాయని బిల్లులు వారి వారి అకౌంట్లో జమ చేయనున్నట్లు అధికారు లు తెలప డంతో అనంతపు రం పి ఎ ఓ కార్యాలయం లో అధికారులను కలిసి తమ గోడు వెల్లబో సుకున్నామని, రేపు మాపు అంటూ కాల యాపన చేస్తున్నారు. తప్ప నీటి బిల్లులు మంజూరు చేయలేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవ చూపి నీటి బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని పలువురు కాంట్రాక్టర్లు విన్నవించు కుంటున్నారు. పిఏఓ కార్యాలయం అధికారులు మాత్రం నిధులు మంజూరు అయితే మీ ఖాతాల్లోకి వెంటనే జమ చేస్తామన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మా నీటి బిల్లు ను మంజూరు చేసి ఆదుకోవాలని నల్ల మాడ మండల మంచినీటినందించిన కాంట్రాక్టర్లు విన్నవించు కుంటున్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు అనంతపురం బళ్ళారి జాతీయ రహదారి పక్కన శ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవాంగ కళ్యాణ మండపం వేదికగా నేడు (సోమవారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు, అన్ని వర్గాల ప్రజలు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు చంగల మహేష్, గౌరవ అధ్యక్షులు మిడతల చంద్రమౌళి, వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రామలింగ చౌడేశ్వరి దేవి దేవాంగ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించి సంబంధిత వివరాలను వారు వెల్లడించారు. దేవాంగ సంక్షేమ సంఘం సౌజన్యంతో, సుశీల నేత్రాలయ, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ కర్నూలు వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైద్య శిబిరానికి హాజరైన బాధితులకు ఉచితంగా కంటి చికిత్స చేయనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత ఆపరేషన్ కు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు



ఎంప్లాయిస్ హెల్త్ కార్డు ద్వారా శుక్లం ఆపరేషన్ ఉచితంగా చేయనున్నట్లు గుర్తు చేశారు. శుక్లం ఆపరేషన్ కు ఎంపికైన వారిని క్యాంపు రోజు కర్నూలులోని సుశీల నేత్రాలయ ఆసుపత్రికి తీసుకెళ్తామన్నారు. బాధితులు హెల్త్ కార్డు తో పాటు ఒక జత బట్టలు, బెడ్ షీట్ తీసుకురావాలని కోరారు. ఉచిత కంటి పరీక్షలకు అన్ని వర్గాల ప్రజలకు అవకాశం ఉంటుందని సంక్షేమ సంఘం అధ్యక్షులు చంగల మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మిడతల విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శి చగల అమరేష్, గౌరవ సలహాదారు నాగభూషణం, మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టాలెంట్ టెస్ట్ 2024విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :**

ఎస్కె చారిటబుల్ ట్రస్ట్, వదాన్యజనసొసైటీ సంయుక్తంగా ప్రభుత్వ బడులలో తొమ్మిది, పదో తరగతుల విద్యార్థులను ప్రోత్సహిం చడానికి గత నెల 28వ తేదీన నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలు 15మందికి నేడు బహుమతులు అందజేస్తామని సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు, ట్రస్టు ప్రతినిధులు టి రాజు, లక్ష్మణమూర్తి, రఘువీర, బొమ్మలింగ, శ్రీకాంత్ తెలిపారు. దాదాపు 750 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ రాశారని, వారిలో నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15మంది విద్యార్థులను ఎంపిక చేసామని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను సత్కరిస్తామని విద్యార్థులం దరూ ఉదయం 9:30కు హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లావిద్యాశాఖ అధికారి నాగరాజు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కార్పొరేట్ శిక్షకులు లక్ష్మీపురం వేణుగోపాల్, మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికాంత్ రమణ, సంఘ సేవకులు జగన్నాథ రావు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లక్ష్మీపురం వేణుగోపాల్‌చే "ఉన్నత లక్ష్యం-ఉదాత్త జీవితం" అనే అంశంపై విద్యార్థులను చైతన్యపరిచేలా స్ఫూర్తిదాయకమైన ప్రసంగం ఉంటుందని, మండలంలోని ఉన్నత పాఠశాలలు, కళాశాల విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

## సూర్య దేవాలయ ఆలన, పాలన జరగాలి

మొదటి పేజీ తరువాయి

సంఘం ప్రతినిధులు ఆదివారం సంబంధిత వివరాలను విలేకరులకు



వెల్లడించారు. సూర్య దేవాలయం లో జరిగే రథసప్తమి వేడుకలు ఆలయ కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించుకోవాలని హైకోర్టు ధర్మాసనం తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సి. చిరంజీవి తెలిపారు. 2024 ఫిబ్రవరి 15, 16 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే రథసప్తమి వేడుకల ఆర్థిక కార్యకలాపాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి సూచనలు మేరకు పూర్తి పర్యవేక్షణ బాధ్యతలు సేవా సంఘం అధ్యక్షులు సి. చిరంజీవి నిర్వర్తించాలని హైకోర్టు ధర్మాసనం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. దశాబ్దాల కాలంగా సూర్య దేవాలయం నిర్వహణ బాధ్యత ను ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకు లు శ్రీ కాశీభట్ల అనంత రామ శర్మ, శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతుండగా, గ తేడాది ఆలయాన్ని దేవదాయ శాఖ అధికారులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అప్పటినుంచి సూర్య దేవాలయ ఆలనా, పాలనా బాధ్యత తమకే దక్కాలని శ్రీ సూర్యనారాయణ సేవా సమితి, దేవదాయ శాఖ మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. గ్రామంలోని అధిక శాతం ప్రజలు ఆలయ నిర్వహణ దేవదాయ శాఖకు అప్పగించేందుకు సాసేమిరా అంటున్నారు. దీంతో హైకోర్టు ధర్మాసనం ఆలయ నిర్వహణ బాధ్యత శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి వారు నిర్వహించుకునేలా ఉత్తర్వులు వెలువరించడం హర్షనీయమని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## డీఎస్సీ నిరుద్యోగులపై పెట్టిన అక్రమ కేసు తొలగించాలి : టిఎన్ఎస్ఎఫ్

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విడుదల చేసిన అరకొర డీఎస్సీ నోటిఫికేషన్ పై అనంతపురంలో నిరుద్యోగులు నిరసన తెలిపితే అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని, ఈ కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలుగు యువతరాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరిజన నాయకుడు వెంకటప్ప, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీన రసింహ, జిల్లా అధ్యక్షులు ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం వారు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డీఎస్సీ కి సంబంధించిన నిరుద్యోగులు వైయస్సార్ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ 6100 పోస్టులలో అనంతపురం జిల్లా అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది అంటూ నగరంలో శాంతియుతంగా అభ్యర్థులందరూ ర్యాలీతో వెళ్ళి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారన్నారు. న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించేది పోయి అక్కడ నిరసన తెలిపిన వారి పైన జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి ఆఖరుకు నిరుపేద నిరుద్యోగుల గొంతు నొక్కాలని చూడడం చాలా అన్యాయం. ఉమ్మడి జిల్లాలో 4సం లుగ డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులకు కోచింగ్ లకు వెళ్లి



అర్హత పొందిన వారు దాదాపు 8 వేల మందికి పైగా ఉండగా డీఎస్సీ విడుదలలో కేవలం 4పోస్టులే ఎస్టీటీలు ఉండటం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రతి ఒక్క డీఎస్సీ అర్హత పొందిన అభ్యర్థులు అర్ధనాదాలు జగన్ రెడ్డికి వినిపించలేదా అని ప్రశ్నించారు. వెంటనే 28 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీను విడుదల చేయాలని నిరుపేద నిరుద్యోగులకు న్యాయం చేయాలని ముక్తకంఠంతో ప్రభుత్వానికి కోరుతున్నారు. లేని పక్షంలో సీఎం జగన్ పర్యటనలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం అనీ ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ జిల్లా అధ్యక్షులు ధనుంజయుడు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కప్పల నరేష్ ,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు వీరనంద , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పింఛన్ పంపిణీ

**ఉరవకొండ, మేజర్‌న్యూస్ :** తాను ఎమనుకున్నాడో ఏమే కానీ తన వంతు తాను చేయాలను కొని చికత్స పొందుతున్న ఓ మహిళకు సొంత డబ్బులతో వెళ్ళి ఆ మహిళకు ఫిన్సన్ డబ్బులను అందచేసి తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని ఆమిద్యాల గ్రామంలో నివాసం వుంటున్న ఎరికల ఆంజినమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్య పాలై అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చిక్సిత పొందుతున్నారు. గత 1వ తేది ఫిన్షన్ ఇవ్వడానికి వెళ్ళిన ఆ



ప్రాంత వాలెంటరీ యాటప్పగారి వెంకటేష్ తన సొంత డబ్బులతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి ఆ మహిళకు ఫిన్సన్‌ను అందచేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నాయకుడు సంగమేష్ వాలెంటరీ వెంకటేష్‌ను అభినందించారు.



## కంటి చూపు లేకపోతే జీవితం వ్యర్థం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో షాది ఖానా నందు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో దాదాపు 250మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 110 మంది ఆపరేషన్కు ఎంపికయ్యారు. అనంతరం లైన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ పామిడి పట్టణంలో ఎంతో మంది నిరుపేదలకు సేవ చేయాలని ఉద్దేశంతోనే లైన్స్ క్లబ్ స్థాపించారు. ఎందుకంటే మానవ జీవితంలో చూపు లేకపోతే వారి జన్మ వృధా అన్నారు. కంటి పరీక్షలు ఎంపికైన వారికి వైద్యం చేయించి మరల ఖర్చులు కూడా వారే భరించుకొని తిరిగి పామిడికి చేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన పట్టణ వాసులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో 20 కుటుంబాలు పామిడి మండల అధ్యక్షుడు అంజి నాయక్ ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ఇచ్చిన పథకాలను ఆసరాగా చేసుకుని జగన్మోహన్ రెడ్డి అవినీతి రాజ్యమేలుతుందన్నారు. అవినీతి పరిపాలన చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపిలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందుకంటే వైయస్సార్ టిడిపి పార్టీల నాయకులు అవసరానికి ఉపయోగించుకొని కష్టం వచ్చినప్పుడు ఇంకేమి సంబంధం లేనట్లు ఉన్నారు. ఎందుకంటే నరేంద్ర మోడీ నాయకత్వం వచ్చినప్పటినుండి ప్రతి గ్రామంలో కూడా బిజెపి కార్యకర్తలు ఉన్నారు. ఎవరైనా అధైర్య పడకండి అండగా మండల అధ్యక్షుడు ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆచారి మల్లికార్జున, విష్ణుకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్టార్ ఆసుపత్రి వైద్యులచే గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. గ్రామంలోని దాదాపుగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. యాడికి స్టార్ పేరడైజ్ స్కూల్ ఈ యాజమాన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బూరుగుల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు శ్యామ్ రెడ్డికి ఎంతో సహకరించారు. డాక్టర్ల భరత్ కుమార్, తులసి రెడ్డి, యాడికి ఒరిస్సా ఎంటర్ప్రైజెస్ చంద్రమౌళి, దాదా తదితరులు పాల్గొన్నారు.

## పలువురు టిడిపిలోకి చేరిక



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న వారు ఆదివారం అస్మిత్ రెడ్డి సమక్షంలో పలువురు టిడిపి పార్టీ కనుగొను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో టి ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు, డిపి సీనియర్ నాయకుడు సవా గోపాల్ రెడ్డి, మండల కేంద్రంలో రుద్రమ నాయుడు, రాష్ట్ర వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు బొట్టు శేఖరు, జిల్లా అధ్యక్షుడు మధురాజు, తాంద్ర విక్రమ్, శేఖర్ నాయుడు, పెయింటర్ విజయ్, దడియాల ఆదినారాయణ, పాంశెట్టి గోపితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అగలి నుండి పుట్టపర్తికి పల్లెవెలుగు సర్వీసు ఏర్పాటు - డిపో మేనేజర్ రామ సుబ్బయ్య

**మడకశిర మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం పుట్టపర్తికి నేరుగ బస్సు సౌకర్యం లేక నియోజకవర్గ పరిధిలోని అగలి , రోళ్ళ మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి , పరిష్కారంలో భాగంగా కొత్తగా పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు రూటు సర్వీసు ప్రారంభించినట్లు డిపో మేనేజర్ రామసుబ్బయ్య తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె వెలుగు బస్సు 05.02.2024 (సోమవారం) అగలి నుండి బయలు దేరనున్నదని తెలిపారు. ఈ పల్లెవెలుగు సర్వీసు అగళి నుండి ఉయదయం 7 గంటలకు బయలు దేరి మడకశిర, పెనుకొండ , కొత్తచెరువు మీదుగా పుట్టపర్తి కి చేరుకుంటుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తెరిగి రవాణాసౌకర్యంకల్పించామని యావన్మందిప్రయాణికులు ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజరు రామసుబ్బయ్య పిలుపిచ్చారు.

## ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు వి.ఎం.చౌడప్పకు ఘన సత్కారం

### విద్యారంగానికి సేవలందించడంలో చౌడప్ప కృషి ప్రశంసనీయం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన ఏపీటీఎఫ్ పూర్వపు అధ్యక్షులు వి. యం చౌడప్ప ను ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన స్వగృహంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వి.యం చౌడప్పకు శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఏ పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన సేవలను కొనియాడారు. ఏపీటీఎఫ్ జిల్లా శాఖకు దాదాపు 5 ఏళ్ల పాటు నిర్విరామంగా వి.యం చౌడప్ప విశేష సేవలు అందించినట్లు గుర్తు చేశారు. ఇటీవల 2024 జనవరి 28 న జరిగిన ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా శాఖకు విశిష్ట సేవలు అందించిన ఉద్యమకారులందరికీ సన్మానించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పూర్వపు అధ్యక్షులు విఎం చౌడప్పను వారి స్వగృహంలో సన్మానించినట్లు చెప్పారు. ఆయన ఏపీటీఎఫ్ జిల్లా శాఖ నిర్మాణానికి, విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిర్విరామంగా తన వంతు సేవలందించారని తెలిపారు. ప్రస్తుతం పెన్షనర్స్ అసోసియేషన్ కు తన తరఫున క్రియాశీలక సేవలు అందిస్తున్నారని కీర్తించారు. సంఘం బలోపేతానికి ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని పూర్వపు అధ్యక్షులు వియం చౌడప్ప ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ కార్యకర్తలకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షులు పాండురంగ, విడపనకల్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి తలారి నరసింహులు, ఉరవకొండ మండలం పూర్వ ఉపాధ్యక్షులు కె. దాదా ఖలందర్, చింతా మనోహర్, సీనియర్ నాయకులు ఒ కె. ప్రభు, టి. వేణుగోపాల్, మనోహర్, ఆదినారాయణ, అశోక్ కుమార్, సింగాడి భాస్కర్, టి. నాగరాజు, వి భాస్కర్, భూమా రామాంజనేయులు, టి. రామాంజనేయులు, ఎస్. శర్మ స్ వలి తదితరులు పాల్గొన్నారు.

## కరువు రైతులను ఆదుకోవాలని కలెక్టరేట్ ఎదుట 8న ధర్నా

### ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంత కరువు రైతుల ఆదుకోవాలని ఈనెల 8న కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఎపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆ సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనంతపురం జిల్లాను శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని వెంటనే పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత నెల సంక్రాంతి కే బాధిత రైతులకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ శివరాత్రి పండుగ దగ్గర పడుతున్నా పరిహారం ఊసే లేదని ఘాటుగా విమర్శించారు. ప్రస్తుత కరువు పరిస్థితులో జిల్లా రైతాంగానికి పదివేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందక రుణభారానికి భయపడి అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు.ఋణ భారంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతులకు ఊరట కలిగించే విధంగా నష్టాల బారిన పడిన ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8 న జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్రమానికి ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరయ్య హాజరు కానున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులు, రైతు, ప్రజా సంఘాల నాయకులు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వన్నా రెడ్డి, ఉపాధ్యక్షులు బండి రామక్రిష్ణ, గోపాల్, వెంకట రాముడు,కార్యదర్శులు నారాయణ స్వామి, వెంకట్ నారాయణ, లలితమ్మ, సనప నీళ్లపాల రామక్రిష్ణ, కార్యవర్గ సభ్యులు చలపతి, మధు, నగేష్, వెంకట్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉండండి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 లో అధికారం చేపట్టిన తర్వాత పథకాలు గురించి ప్రజలకు తెలియజేయు ఉద్దేశంతోనే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి అందరికీ తెలిసినదే. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు ఇన్చార్జి జితేందర్ గౌడ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో 10వ వార్డు నాలుగో వార్డు నందు టిడిపి నాయకులు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా జగన్ రెడ్డి సమయాన్ని అంత వృధా చేసి ఇష్టానుసారంగా వ్యవహరించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు అందుకోసమే 2024 లో జగన్ రెడ్డి ఇంటికి పంపి దానికి ప్రజలు సిద్ధంగా ఉండండి ఎందుకంటే 2024 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది అన్నారు. రైతులకు నిరుద్యోగులకు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గాదలింగప్ప, సుంకప్ప, హమాలి, గోపాల్, పట్టణ అధ్యక్షుడు జింకల రామకృష్ణ, రఫీ, బొమ్మ మోహన్, చీమల రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నాడు.



## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తాం

మొదటి పేజీ తరువాయి

ప్రదర్శించే విధంగా నందమూరి బాలకృష్ణ కృషి చేయడం జరిగిందన్నారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పరంపర సంస్థ నేతృత్వంలో కావూరి కుటుంబం సాంప్రదాయ నృత్య ప్రదర్శనకు ఆలవాలమైందన్నారు. ఆదివారం సాయంత్రం గుడి సంబరాలు కార్యక్రమంలో భాగంగా ఆయన డ్యాన్స్ అకాడమీ నృత్యకారులు సాంప్రదాయం నృత్యాలను ప్రదర్శించారు. శివతాండవం,త్యాగయ్య సంకీర్తనలు, అన్నమయ్య సంకీర్తనకు సంబంధించిన పలు సంకీర్తనలకు సాంప్రదాయం నృత్యాలను ఆయన డాన్స్ అకాడమీ సభ్యులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రావిలా లక్ష్మి, అంబికా లక్ష్మీనారాయణ సతీమణి శ్యామల, టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ జయప్ప,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో కళాభిమానులు టిడిపి కార్యకర్తలు నియోజకవర్గం వ్యాప్తంగా అశేష జన సందోహం పాల్గొన్నారు.





# బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు అవసరం : జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ 30వ వార్డు నందు బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ టిడిపి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజలను పలకరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కుంటూ పార్టీ కార్యకర్తలు కలిసి వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్నా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని అలాగే అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబు ఎంతో అవసరమని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు,టిడిపి నాయకులు, జనసేన కార్యకర్తలు,జేసీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమావేశం

## ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్ నారాయణ



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్ నారాయణలు హాజరయ్యారు. ముందుగా ఈ యొక్క కార్యక్రమంలో ఆలూరు రోడ్డు కొట్టాల రోడ్డు నందు కోట్ల రూపాయల విలువ చేసే రెండు ఎకరాల స్థలాన్ని ముస్లిం మైనార్టీ సోదరుల ఖబరుస్తాన్‌కు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ముస్లిం మైనార్టీ సోదరులు శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు దివంగత నేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీల కోసం ఎంతగానో కృషి చేసి 4/ రిజర్వేషన్లు కేటాయించారని ఆయన అడుగుజాడల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గాని అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గంలో ఎంతోమంది ప్రజాప్రతినిధులు వచ్చారు, వెళ్లారు తప్ప ముస్లిం మైనార్టీ సోదరుల గురించి ఎవరైనా ఆలోచించారా, కరోనా సమయంలో మరణించిన ముస్లిం సోదరులు కూర్చోడానికి లేక చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తను స్వయాన చూసి వీరికి ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనతో ఈరోజు యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జి కొట్టాల రోడ్డు నందు కోట్ల విలువ చేసే 2ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఆ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కబురస్థాన్‌కు ఏమి అవసరం ఉన్నా నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ భవాని, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు వై. నైరుతి రెడ్డి, మైమన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ముస్లిం మైనార్టీ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెట్టికంటుని సన్నిధిలో ఎమ్మెల్యేలు వైవిఆర్, మాలగుండ్ల శంకరనారాయణ



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామి రెడ్డి, మాజీ మంత్రి, పెనుగొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ముందుగా ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.







# పార్థుడిపై... పెను 'కొండంత' ఆశలు

మొదటి పేజీ తరువాయి

ఆదరాభి మనల్ని చోరగొన్నాడు. పెనుకొండ సోమందేపల్లి లలో అనేక సంవత్సరాలుగా పరిస్కారం కానీ త్రాగునీటీ సమస్యను పరిస్కరించారు. ఆయన పాలనలోనే చంద్రన్న ఆశీస్సులతో కీయ కార్ల పరిశ్రమ ను ఏర్పాటుచేయడం లో తనవంతు కీలకపాత్రను పోషించాడు పార్థుడు. నిరుద్యోగ యువతకు జీవానోపాధి కల్పించారు. 2019 ఎన్నికలో అధికారపార్టీ ప్రలోభాల కారణంగా ఓటమి చవిచూసిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం పార్థుడికి జిల్లా అధ్యక్షులు గా భాధ్యత అప్పగించింది. అధికార పార్టీ దాడుల నుండి కార్యకర్తలను కాపాడుకోవడం లో యానలేని పోరాటం చేసి కార్యకర్తల అభిమానాన్ని పొందారు. కొన్ని సందర్భాలలో పోలీసులద్వారా పార్టీ కార్యక్రమాలను అధికారపార్టీ చూడగా కార్యకర్తలలో ధైర్యం నింపి ముందుండి కార్యక్రమలు జరిపాడు. ఇటీవల కాలంలో పార్థసారథినీ హిందూపూర్ అభ్యర్థిగా పంపుచున్నారు అనీ మధ్యమాలలో ప్రచారం జరగడం తో ఒక్కసారిగా కార్యకర్తలలో ఆవేశం ఆవేదన చోటు చేసుకుంది. శనివారం వందలాది మందిగా అయన నివాసనికి చేరుకొని తమ ఆవేదనను వెళ్ళభూచ్చారు. జరుగుతున్న పరిస్థితులపై జరుగుతున్న ప్రచారం పై ఆయనతో అరతీశారు ఎటువంటి పరిస్థితులలో ఎమ్మెల్యేగానే పోటీ చేయాలనీ, ఎంపీ గా పోటీ చేయరాదాని ఏ యిబ్బంది వచ్చిన ఎమ్మెల్యే గానే పోటీ చేసేందుకు వత్తిడివచ్చి మేము అండగా నిలుస్తామని కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయనకుండా ఎమ్మెల్యే గానే పోటీ చేస్తానని వారికీ భరోసా కల్పించారు. ఏదేమైనా పార్థుడికి పెనుగొండ శాసనసభ పగ్గాలు పట్టించాలని పలువురు కోరుకుంటున్నారు.

# ఆ మఠంలో.. నకిలీ శిష్యుడి నయా దందాలు!!

మొదటి పేజీ తరువాయి



అది కూడా ఆషామాషి మోసం కాదండోచ్... ఎమ్మెల్యే కావాలనుకున్న ఆశావాహులను గుర్తించి ప్రతిపక్ష పార్టీలో టికెట్ కన్ఫర్మ్ చేయిస్తానని నమ్మ బలుకుతూ ఒకరు కాదు ఇద్దరు కాదు పలువురిని ఆ పార్టీ అధినేత కుమారుని వద్దకు తీసుకెళ్తున్నాడని తెలిసింది ఆ పీఠాధిపతి నకిలీ శిష్యుడు. అది కూడా ఆ పీఠాధిపతి పేరును విరివిగా వాడుకుంటూ నేర చరిత్ర కలిగిన ఈ మోసగాడు చేస్తున్న మోసాలు అంతా ఇంతా కాదు..మఠానికి సంబంధించిన దేవాలయ ఆస్తులను, భూములను అడ్డదారిలో అమ్మి రూ.కోట్లకు పడగలెత్తాడు.

### అబ్బబ్బ నేర శిష్య... ఏం మోసం ఏం మోసం..

ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త అవతారం ఎత్తాడు ఆ మఠంలోని ఈ నకిలీ శిష్యుడు.. అదేదో కూత... గుడ్డోడు గూట్లోకి రాయేసినట్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలో టికెట్ ఆశిస్తున్న పలువురిని టార్గెట్ చేస్తూ మా ద్వారానే మీకు ఎమ్మెల్యే టికెట్లు కన్ఫామ్ గా వస్తాయని ఎందరినో ఆశావహులను టార్గెట్ గా చేసుకుని వారిని నేరుగా ఆ పార్టీ యువనేత వద్దకు తీసుకెళ్లి మాట్లాడించి అనంతరం తనకు ఇవ్వాల్సిన మొత్తంలో సగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడట ఈ కేటుగాడు. ఎవరికో ఒకరికి టికెట్ ఇవ్వడం ఖాయం అయితే ఒకరు కాదు.. ఇద్దరు కాదు, ఎందరో టికెట్ వస్తుందనే భ్రమలో పెద్ద మొత్తంలోనే మొత్తాలు వాయనం ఇచ్చినట్టు తెలిసింది. ఆ పార్టీ యువనేత పాదయాత్రలో భాగంగా ఆ మఠం కు వచ్చిన సందర్భంలో ఈ నకిలీ శిష్యుడు పీఠాధిపతి వద్ద ఉంటూ ఆ యువనేతతో స్వామీజీ ద్వారా లింక్ ఏర్పరచుకొని అక్కడ నుంచి యువనేత తో మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు మేజర్ న్యూస్‌కు అందుతున్నాయి. ఈ కోవలోనే ఇతను తీసుకెళ్లిన ఆశావహులను స్వామీజీ పంపించారని నేను దూతగా వచ్చానని యువనేత వద్ద నమ్మబలికి యువనేతనే బోల్తా కొట్టిస్తున్నాడంటే ఈ నకిలీ శిష్యుడి మోస బుద్ధి ఏ పాటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు . ఇందులో ఆశ్చర్యం కలిగే మరో విషయం ఏమిటంటే ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాక తనకు ఇచ్చే వాటా రూ, కోటి రూపాయలలో సగభాగం స్వామీజీకి ముందుగానే ఇవ్వాలని పలువురి వద్ద చెప్పినట్లు తెలిసింది. అయితే ఇతగాని వ్యవహారం ఆ మఠం పరువు తో పాటు.. పీఠాధిపతి పరువు ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందనీ తెలిసింది.ఇదిలా ఉండగా ఈ నకిలీ శిష్యుడు ఓ ఏజెన్సి నిర్వహిస్తూ లోలోపల స్వామీజీతో కుమ్మక్కై అడ్డగోలుగా టెండర్లు దక్కించుకొని దేవాలయాన్నే వీరి గుప్పెట్లో పెట్టుకున్నారనే భ్రమలో ఉన్నట్లు తెలిసింది. ముమ్మందు వీరిరువురూ చేయబోయే మోసాలు దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయని పలువురు భక్తులు ఆందోళన చెందుతున్నారు . ఇప్పటికైన పీఠాధిపతి మఠం పెద్దలు మేలుకోక పోతే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదని పలువురు స్థానికులు, భక్తజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఓ మైనార్టీ నాయకుడికి కుచ్చుటోపి

అనంతపురం జిల్లా కేంద్రంలో ఓ మైనారిటీ నాయకుడికి ఆ మఠం నకిలీ శిష్యుడు ( నేర చరిత్ర కలిగిన వ్యక్తి ) కుచ్చుటోపీ పెట్టిన సంఘటన మేజర్ న్యూస్ దృష్టికి వచ్చింది. రానున్న ఎన్నికల్లో టికెట్ ఆశించే తెలుగు తమ్ముళ్ల సంఖ్య భారిగానే పెరుగుతోంది. అందులో ఒకరైన ఓ మైనార్టీ నాయకుడు ఈ నకిలీ శిష్యుడు ఇచ్చిన హామీతో లక్షలు ఖర్చు చేస్తూ ప్రతి ఒక ఈవెంట్ కి ఊరంతా ఫ్లెక్సీలు వేస్తూ హల్ చల్ చేస్తూ అనంతపురం అర్బన్ టికెట్ మైనార్టీలకే కేటాయించాలని అలా కేటాయిస్తే టికెట్ నాకే అని యువనేత మాటిచ్చాడంటూ ఊహల్లో తేలిపోతున్నాడు. వారి చేతిలో మోసపోతున్నాడని కొందరు మేజర్ న్యూస్ కు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏదేమైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ముఖ్య అధికారులు,ప్రజలతో ముడిపడి ఉన్న పలు మఠాలకు సంబంధించిన భూములను పరుల పాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో

# ప్రత్యేక పూజలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామివారికి ఆదివారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే ఆలయ అర్చకులు ప్రకాష్ స్వామి ఆదిత్యుని మూలవిరాట్ కు పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి వారికి స్వామి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. సూర్య భగవానుని దర్శనార్థం భక్తాదులు అనంతపురం జిల్లా నుంచి కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి వందలాదిగా తరలివచ్చారు. బూదగవి అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్య దేవాలయంలో ఆదిత్యుని ఆదివారం రోజు సూర్యోదయానికి ముందు దర్శించుకుని స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి విశేష పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ప్రతి ఆదివారం బూదగవి సూర్య దేవాలయానికి వందల సంఖ్యలో భక్తులు వచ్చి ఆధితున్ని దర్శించుకుంటారు. పక్కనే ఆలయంలో కొలువుదీరిన లింగ రూపంలో ఉన్న మహాశివున్ని అర్చకులు ఉదయాన్నే రుద్రాభిషేకం, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న సూర్యనారాయణ స్వామి

# సంక్షేమ సారథికి మళ్ళీ పట్టం కడదాం

**– వైకాపా శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు**



శింగనమల మేజర్ న్యూస్ : నిరుపేదల సంక్షేమ సారథి ముఖ్య మంత్రి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వ యకర్త ఎం. వీరాంజనేయులు పిలుపునిచ్చారు.మండల పరిధిలో ని బండమీద పల్లి, చక్రాయపేట, పోతురాజు కాల్వ, పెరవలి, జలాలపురం, జులకాల్వ అలంకారాయునిపేట, కొరివిపల్లి, చిల్లేపల్లి, సలకంచెర్వు, ఈస్ట్. నరసాపురం, చిన్న మట్లగొంది, పెద్ద మట్లగొంది, సోదనపల్లి, గోవిందురాయని పేటగ్రా మాలు, మండల కేంద్రంలోని కాలనీలలో పర్యటించారు.గ్రామాల్లోని వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పలకరిస్తూ, జగనన్న తనను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని మీ అందరి దీవెనలతో గెలిపించాలని కోరారు. జగనన్నే మనందరి ధైర్యమని ఎన్నికలలో ఆయన చేసిన మంచే మనల్ని గెలిపిస్తుందని తెలిపారు. రాష్ట్రం బాగుండాలి అంటే నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి జగనన్నని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. ఈనెల జరగబోయే సిద్ధం సభకు భారీగా జనాలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు కళ్యాణమండపంలో ఉచిత వివాహాలు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని కురుబలోని గురువులు, గణాచార్యులు, పూజారుల పిల్లల పేర్లకు కనకదాస కళ్యాణమండపం ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు కురుబ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం కనకదాస కళ్యాణమండపంలో జిల్లా కురుబ సంఘం సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య , రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్ మాట్లాడుతూ గురువులు గణాచార్యులు, పూజారులు వారి పిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ మండపం ఉచితంగా ఇవ్వాలని పెద్దలందరూ కలిసి నిర్ణయించడం నిజంగా ఒక శుభ పరిణామమన్నారు. ఎంతో నియమనిష్టలతో, నిష్టాగరిస్టులై కాళ్లకు చెప్పులు కూడా లేకుండా , జీవితం లో వెంట్రుకలను తీయకుండా , స్వలాభాన్ని మరిచి కుటుంబం కోసం కాకుండా కురుబ కులస్తులు అందరూ బాగుండాలని, గుడి కట్ల దేవుళ్ళకు ఉచితంగా , నిస్వార్థంగా పూజ చేసే వీరికి ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య , కోశాధికారి చిత్రా శీనయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివబాల, కనకదాస కల్యాణ మండపం మేనేజ్మెంట్ సభ్యులు పావురాల జగదీష్, బండి కాశి , కురుబ సంగం రాష్ట్ర నాయకుడు బ్యాళ్ళ నాగేంద్ర , రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు వసికేరి రమేశ్ , కళ్యాణ మంటపం మేనేజ్మెంట్ పావురాల జగదీష్ , బండి కాశి , వశికేరి శివ, రాగె గోపాల్, తూప్పటి హరీశ్, నీళ్ళపాల నాగరాజు, నీళ్లపాల రాజగోపాల్ పాల్గొన్నారు. అనంతరం సంఘం వివిధ కమిటీలను ఎన్నుకున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : 98 డీఎస్సీ కి చెందిన ఉపాధ్యాయులు తమ ఉద్యోగ పదవీ విరమణ 62 ఏళ్లకు పెంచాలని అందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కి విన్నవించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మా డిమాండ్లను నెరవేర్చాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దుద్దుకుంట ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు.

### వాలీబాల్ విజేత జట్టును అభినందించిన ఎమ్మెల్యే

రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడలలో విజయం సాధించిన ఎనుములపల్లి క్రీడాకారులను ఎమ్మెల్యే దుద్దుకుంట అభినందించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో వాలీబాల్ జిల్లా శాంపియన్ చీప్ ను సాధించిన ఎనుములపల్లి క్రీడాకారులను అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా జిల్లా పేరు నిలబెట్టాలని వారికి తెలిపారు. జిల్లా ఛాంపియన్షిప్ గా ఎంపికైన మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తగిన పరికరాలు కూడా అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక పోలీసు స్టేషన్ ను పెనుగొండ డి.ఎస్.పి. బాజీ జాన్ సైదా ఆదివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలపై ఆరా తీశారు. అగళి మండలం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున బార్డర్ లో పెట్రోలింగ్ నిర్వహించాలని, అదేవిధంగా మండల కేంద్రమైన అగళి లో రాత్రి గస్తీ తిరగాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇదివరకే బ్యాడిగెర వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి అక్రమ కర్ణాటక మద్యం రవాణా, ఎలాంటి రసీదులు లేకుండా అధిక మొత్తంలో డబ్బులు తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. అగళి మండలానికి అనుకొని ఉన్న కర్ణాటక బార్డర్లలో బొమ్మరసనపల్లి, ఆలూడి, పూలపల్లి, నందరాజన పల్లి తదితర గ్రామాలలో త్వరలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాలలో ఎక్కడైనా మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణా, చోరీలు, కర్ణాటక మద్యం విక్రయాలు నిర్వహించిన, ప్రోత్సహించిన అట్టివారిపై తనిఖీ నిర్వహించి అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి బాబి జాన్ సైదా తెలిపారు. మండలంలో అర్ధరాత్రి అపరిచితులు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానంగా తిరుగుతూ ఉంటే ఎవరైనా తచ్చాడు తూ



స్టేషన్లో రికార్డులు తనిఖీ చేస్తున్న డి.ఎస్.పి బాజీ జాన్ సైదా , ఎస్సై వీరేష్

కనిపిస్తే అలాంటి అనుమానితుల వివరాలను ప్రజలు పోలీసులకు తెలపాలన్నారు. కావున మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఎవరైనా పాల్పడుతుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి బాబి జాన్ సైదా, ఎస్సై వీరేష్, ఏఎస్ఐ.లు బషీర్,శ్రీరాములు, సిబ్బంది శివన్న, రాజన్న తదితరులు ఉన్నారు.

# నాయకుల ప్రసంగాలతో సతమతమైన మహిళ ఆసరా సదస్సు

**– జగన్ ముఖ్యమంత్రి అయితేనే పథకాలు : మెట్టు**
**– ప్రజల సొమ్ముతోనే అభివృద్ధి : కాపు**



రాయదుర్గం టౌన్ న్యూస్ : పట్టణంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా మహిళా సదస్సు ఆదివారం బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, ఇన్చార్జి మెట్టు గోవిందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రసంగాలు ఆసరా కార్యక్రమానికి వచ్చిన మహిళలు ఇద్దరి ప్రసంగాలతో సతమత మయ్యారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మహిళలకు పసుపు కుంకుమ పూసి అన్యాయం చేసినారు అన్నారు. అమ్మఒడి పథకం దుర్వి నియోగం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. లోక్సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ చంద్రబాబు నాయుడు పరిపాలనలో వస్తే సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతావని తెలిపారు అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు కావాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి రెండోసారిగా గెలిపించే బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము అంటే ప్రజల సొమ్ముతో నడిచే ప్రభుత్వమని అభివృద్ధిని ప్రజల సొమ్ము తోనే చేశారని అనే మాటను వక్రీకరిస్తూ కొంతమంది పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి పై మాట్లాడడం పై తప్పు పట్టారు. రాయదుర్గం నియోజకవర్గం లో 90% ఇంటింటికి వెళ్లి ప్రజలను మాట్లాడించి, వారి సమస్యలను పరిష్కరించిన ఏకైక వ్యక్తి నేనే అన్నారు. ప్రజల్లో ప్రతి కష్టంలోనూ సుఖంలోనూ పాల్గొంటూ వారి అభిమానం పొందినన్నారు. తన సొంత నిధులతో వాల్మీకి కళ్యాణమంటపానికి 5. లక్షలు, షాదీ మహల్ కు 5. లక్షలు , సీతారామ కళ్యాణమంటపానికి 5 లక్షల రూపాయలు, పద్మశాలి కళ్యాణమండపానికి 5. లక్షలు నిన్న మొన్న జరిగిన చౌడేశ్వరి దేవాలయానికి సొంత నిధులతో మూడు లక్షల రూపాయలు, అంతేకాకుండా 7.వేల మంది కి ఉచిత వివాహాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఒకటి, రెండు పెళ్లిళ్లకు మాత్రమే గాలి జనార్ధన్ రెడ్డి సహాయం చేశారని ఆపై సొంత నిధులు వెచ్చించి వివాహాలు నేర్పించాను అన్నారు. కరోనా సమయంలో నా భార్యతో పాటు ప్రజలకు సేవలు అందించమన్నారు. నేను అభివృద్ధి చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, సచివాలయాలను, ప్రారంభించి ప్రజలలో అందుబాటు తేవాలన్నారు. ఇదే నా చివరి ప్రసంగమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోరాల్ల శిల్ప, వైఎస్ఆర్సిపి రైతు విభాగ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, జడ్పిటిసి మల్లికార్జున, వైస్ చైర్మన్ వలి భాషా, ఎంపీపీ విద్యావతి, ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్, మెప్మా సి ఓ నారాయణ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆసరా పథకం కింద చెక్కులు పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి: మెహతార్ పైజుల్లా



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కోసం మెహతార్ పైజుల్లా విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆంధ్ర రత్న భవన్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారి ఫయానా బోస్ కి ఆదివారం దరఖాస్తు సమర్పించారు.ఆయన మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ పరిధి లో 14 సం"లుగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నా అని తాను చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ మైనార్టీ అధ్యక్షులుగా,జనరల్ బాడీ పట్టణ అధ్యక్షునిగా, జిల్లా మైనార్టీ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ ఉన్నత మైన పదవులు లో నియమితులు చేసి తనను ప్రోత్సాహించిందన్నారు.రానున్న సార్వత్రికఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేశాను అని తెలిపారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకుడిగా ఉన్నాను నన్ను తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘాలు మరియు కార్మికులు కాంగ్రెస్ పార్టీ వెంట ఉంటారని అలాగే కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కార్మికులు కార్మిక సంఘాలు నిలుస్తాయని ఆశిస్తూ పార్టీ అధిష్టానానికి అధ్యక్షులకు మరియు రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారికి సన్మానం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి మలేరియా సబ్ యూనిట్ నందు హెల్త్ సూపర్వైజర్ గా పని చేస్తున్న, జి. మహ బూబ్ బాషా జనవరి 26వ తేదీన గణతం త్రాదినోత్స వం సంద ర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్త మ సేవా అవార్డు ను అందు కోవడం జరిగింది. సదరు అధికారి స్థానిక కదిరి ఎన్జీవో హోమ్ నందు కదిరి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్స్ డి.రా మాంజనేయులు, దేవల నాయక్, శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా మహబూబ్ బాషాకి ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రమణయ్య డాక్టర్ మధుసూదన్, ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు, 100 మందికి పైగా పాల్గొని బాషా గారి సేవలను కొనియాడి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది



# జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**- మంత్రి ఉషాశ్రీ చరణ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన నవరత్నాలలో భాగంగా వచ్చే సంక్షేమ పథకాల వల్ల ప్రజలు లబ్ధి పొంది ఉంటే వైఎస్సార్ సీపీ కు మరో అవకాశం కల్పించి ఎమ్మెల్యే గా తనను గెలిపించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త ఉషా శ్రీ చరణ్ కోరారు. ఆత్మీయ పలకరింపు కార్యక్రమం లో భాగంగా మండలంలోని బ్రహ్మసముద్రం, మండ్లి, జూలకుంట పంచాయతీ ల్లో ఆమె ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం, నాడు నేడు తో పాఠశాలల అభివృద్ధి జరిగాయన్నారు. 40 ఏళ్ళ ఇండస్ట్రీ అని చెప్పుకొనే చంద్రబాబు నాయుడు ఏ నాడూ ప్రజలకు గుర్తుండిపోయే పనులు చేయలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి, జనసేన జత కట్టి ప్రభుత్వం పై చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నారాయణ రెడ్డి,మాజీ కన్వీనర్ వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, ఎంపీపీ గంగమ్మ, వైస్ ఎంపీపీ లు రత్నమ్మ, వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ లు కిష్టప్ప, పరంధామ, మాజీ సర్పంచ్‌లు కంబాలప్ప, రవీంద్ర రెడ్డి, నాయకులు రాజశేఖరరెడ్డి, వెంకటేష్, ఎంపీటీసీ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్యం అందించడంలోనే సంతృప్తి ఉంది

**- యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదలకు వైద్య సేవలు అందించడంలోనే ఎంతో సంతృప్తి ఉంది అని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, ఉపాధ్యక్షులు సుకుమార్, కార్యదర్శి జయరామ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నేడు యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి శిబిరాలు, నేత్ర స్వీకరణ లాంటి కార్యక్రమాలను ప్రజల నుండి విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కంటి వైద్య శిబిరం దాతలుగా గూండా నాగరాజు- సిద్ధి రాజేష్ సిల్క్స్-ధర్మవరం వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి -కడప వారిచే నిర్వహించామన్నారు. నిబంధనల ప్రకారం ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించామన్నారు. తెలిపారు.క్యాంపు చైర్మన్గా నేత్రాలయ ఐ క్లినిక్- ఎన్టీఆర్ సర్కిల్- డి. శ్రీకాంత్ రెడ్డి వ్యవహరించారని తెలిపారు. ఈ శిబిరంలో 105 మంది రోగులు రాగా 71 మంది ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. మా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేయండి, రెండు జీవితాలలో వెలుగు నింపండి, అదేవిధంగా నేత్రదానం కొరకు కూడా మా సంస్థను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి నాగర్జున, కోశాధికారి బండి నాగేంద్ర పిఆర్ఓ రాధాకృష్ణ, సభ్యులు డాక్టర్ బి వి సుబ్బారావు, క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, రమేష్ బాబు, పోలా ప్రభాకర్, వైకె శ్రీనివాసులు, బండ్లపల్లి రంగనాథం, చాంద్ భాషా, నాగరాజు ఆచారి (డి ఓ ఏ), సత్రశాల మల్లికార్జున, సుకుమార్, రాధాకృష్ణ, కోఆర్డినేటర్ లక్ష్మణ్ చలపతి, వై కే శ్రీనివాసులు, ఓవి ప్రసాద్, రంగన్న కుమారస్వామి, రామచంద్ర గుప్తా, ఏఐకే రావు, ఆది ఆది శేషు ఊకా సతీష్ మామిళ్ళపల్లి ప్రసాద్, జయంతి వినోద్, నామాల శ్రీనివాసులు, వాసుదేవుడు శివప్రసాద్, ఆస్తమాలజీ టెక్నీషియన్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపితోనే పేదరికం రూపు మాసిపోతుంది



**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపితోనే పేదరికం రూపుమాసిపోతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మారుతీ నగర్ లో ఏర్పాటు చేసిన పార్టీలో చేరిక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో పట్టణంలోని 30, 33, 34, 35, 40 వార్డులలో గల టిడిపి నుంచి 200 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడంతో ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. 30 వార్డ్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, భర్త కేశవరెడ్డి, 34 వార్డు ఇన్చార్జి బాలంగోపాల్, 30 వార్డ్ కౌన్సిలర్ బోయ రమాదేవి, 35 వార్డ్ కౌన్సిలర్ చింత మారుతి, 45 వార్డు ఇన్చార్జ్ మట్టెద్దుల కేశవరెడ్డి నేతృత్వంలో 200 కుటుంబాలు పార్టీలో చేరడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపితో సహా కుట్ర దారులంతా ఒక్కటై, నీచ రాజకీయాలు చేస్తారు, తస్మాత్ జాగ్రత్త, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన నవరత్నాలతో ప్రజాసంక్షేమ పథకాలతో నేడు రాష్ట్ర ప్రజలు ఎంతో అభివృద్ధి బాటలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో 3 వేల కోట్లకు పైగా నవరత్నాల పథకాల ద్వారా నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. నేతన్న నేస్తం పథకం ద్వారా ఏడాదికి 24 వేల రూపాయలు ఒక్కో చేనేత కుటుంబానికి సాయం అందించిన నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 5 ఏళ్లలో ప్రతి ఏడూ సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పట్టణములో ప్రతి 30 వేల జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ మాత శిశు రక్షణకు మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రిని నిర్మించడం జరిగిందన్నారు. త్రాగునీటి ఎద్దడి లేకుండా కేతిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి త్రాగునీటి పథకం ద్వారా పట్టణ ప్రజలకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నా ఎమ్మెల్యే హయాంలో రెండు పర్యాయాల కాలంలో పట్టణంలో 26వేల ఇళ్లను పేదలకు అందించి గృహ నిర్మాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలు పేదలకు పెత్తందారులకు జరుగుతున్న యుద్ధము అని పేదల తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒంటరిగా పోటీ చేస్తుంటే ప్రతిపక్షాలు అనైతిక పొత్తులతో ఒక్కటై కుట్రలు చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్సిపి కి మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నీలూరి ప్రకాష్, కౌన్సిలర్లు, నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, చాంద్ భాషా, చంద్రమూరి నారాయణరెడ్డి, కాచర్ల అంజి, బాల్రెడ్డి, పెనుజురు నాగరాజు, చింతా మారుతి, దేవరకొండ రమేష్ ,మట్టిద్దుల కేశవరెడ్డి, గజ్జల శివ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, తోపుదుర్తి వెంకటరాముడు, కడప రంగస్వామి, తీర్థాల వెంకటరమణ, బాల లక్ష్మీదేవి, కంబగిరి, కత్తి పెద్దన్న, చెలిమి పెద్దన్న, చింత ఎల్లయ్య, సుభాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# సాధికార సారథులే టిడిపికి పట్టుకొమ్మలు

**- క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ రామ్మూర్తి నాయుడు**



**రామగిరి మేజర్ న్యూస్:** సాధికార సారథులే టిడిపి పార్టీకి పట్టుకొమ్మలు అని క్లస్టర్ ఇంచార్జ శివకుమార్ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు తెలిపారు.రామగిరి మండలం పేరూరు పంచాయతీ పేరూరులో ఆదివారం మండల నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్చార్యులు బూత్ కన్వీనర్లు, సాధికార సారథులు సమావేశం అయ్యారు. వారు మాట్లాడుతూ సాధికార సారతలు టిడిపి పార్టీకి పట్టుకొమ్మలు అని, మనకున్న సమయం వృధా చేయకుండా ఏ విధంగా ముందుకెళ్లాలి అని ప్రతి ఒక్కరూ పార్టీకి కంకణ బదులై ప్రతి ఒక్కరూ కష్టపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరంధామ యాదవ, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, పేరూరు యూనిట్ ఇన్చార్జ్ కురుబ వెంకటేష్ , బోయ సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బు, నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్, మాజీ కన్వీనర్ సుబ్బరాయుడు మాజీ సింగల్ విండో అధ్యక్షులు బెస్త వెంకటేష్ ఎస్సీ సెల్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పోతన్న, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న తహశీల్దార్‌కు ఆత్మీయ వీడ్కోలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** బదిలీపై వెళుతున్న తహశీల్దార్ అనంత చారికు రెవెన్యూ సిబ్బంది, డీలర్లు ఘనంగా సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేసి ఆయనకు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గత మూడు సంవత్సరాలుగా రొద్దం మండల ప్రజలకు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్, సర్వేర్లు మైనుద్దీన్, సురేష్, వీఆర్వో బాబా, ఫయాజ్ రామ్మోహన్, శ్రీదేవి, రెవిన్యూ సిబ్బంది, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నుండి తెదేపాకు చేరికలు



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నిర్వహిస్తున్న "జయహొ బీసీ" కార్యక్రమం లో, న్యామద్దల పంచాయతీ హరియాన్ చెరువు గ్రామానికి చెందిన టి.కాట మయ్య, టి.సుబ్బరాయుడు, టి.రమేష్, బి.నాగేంద్ర, రంగనాయకులు, పోతన్న మరియు ఎర్రోనిపల్లి గ్రామానికి చెందిన పి.గంగప్ప, పి.యర్రప్ప, ఎగువ తాండాకి చెందిన పి.సుధాకర్ నాయక్ తదితరులు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి స్థానిక తెదేపా నాయకుల ఆధ్వర్యంలో చేరడం జరిగింది.

# గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి..

**-నివాళులర్పించి, ఆర్థిక సాయం అందజేసిన సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం జూలకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చాకలి ఆంజనేయులు గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఇంటికి వెళ్లి భౌతిక కాయనికి నివాళులు అర్పించి అంత్యక్రియలు కోసం ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచి నారాయణ, అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, నాగరాజు, చాకర్లపల్లి శ్రీరాములు, కేతగాని చేరువు లోకేష్, వెంకటేష్ సంజీవరెడ్డి హరీష్ ముత్యాలప్ప, హనుమయ్యా, స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయ అభివృద్ధిపై కమిటీ సభ్యుల సమావేశం

లేపాక్షి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శిల్ప కలలకు నిలయమైన శ్రీ వీరభద్రాలయ అభివృద్ధిపై ఆదివారం నాడు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దుర్గాలయం లో నిర్వహించిన ఈ సమావేశంలో ఆలయ



పాలన విధానాలపై, నిర్వహణపై పలు విషయాలను చర్చించారు. అదేవిధంగా శివరాత్రి ఉత్సవాల నిర్వహణ గతంలో ఏ విధంగా జరిగేదో ఆలయ నిర్వహణ అధికారి నరసింహమూర్తితో అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది జరిగే శివరాత్రి ఉత్సవాలను లేపాక్షి జేఏసీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిపి చర్చించిన మీదట నిర్ణయం తీసుకుందాం అన్నారు. త్వరలోనే అందరితో కలిపి శివరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా అశోక్

తనకల్లు, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం శ్రీ సత్య సాయి జిల్లా ఉపా ధ్యక్షులుగా మల్లెం అశోక్ ను ఎన్నుకుంటూ రాష్ట్ర కోర్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఆదివారం ఆ నియామక పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి అందిం చారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



మల్లెం అశోక్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ బాధ్యతలను రాష్ట్ర కమిటీకి జక్కుల శ్రీనివాసరావు క్రాంతి నాయుడు మహేష్ యువ, బంగారు కృష్ణ మూర్తిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తూ వాల్మీకి బోయ జాతి యొక్క చిరకాల ఆకాంక్షన ఎస్టీ సాధ నకు నా వంతు కృషి చేస్తానని వాల్మీకి బోయలకు జరిగిన అన్యాయాన్ని ఎండ కట్టడంతోపాటు శక్తి వంచన లేకుండా బోయ సంఘానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుర్లపల్లి మోహన, జిల్లా నాయకులు వాల్మీకి మేకల శివప్రసాద్, బుదిలి ధనుంజయ్, తాలూకా అధ్యక్షులు చిన్న నరసింహులు, మండల వాల్మీకి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ విరాళం

కదిరి, మేజర్ న్యూస్ : తనకల్లు మండలం కొర్తికోట పంచాయతీ కొండవెనుక పల్లి గ్రామంలో రామాలయ నిర్మాణానికి తెలుగు దేశం పార్టీ నాయకు లు,కొర్తి కోట మాజీ సర్పంచ్ ఎస్.కే. మస్తాన్ వలి రూ.1,50, 000లు ఆలయ కమిటీ దారులైన ఎద్దుల హరినాథ్ రెడ్డి, కొటాల కృష్ణారెడ్డి, దుసాని రాజారెడ్డి,తొట్లి నాగమల్ రెడ్డి,



కొడిది నాగిరెడ్డి లకు విరాళం గాఅంద చేశారు. కుల మతాల కతీతంగా రాముడు అన్నా రహీం అన్నా ఒకటే అనే నినాదం తో రామా లయ నిర్మాణానికి విరాళం ఇచ్చిన ఎస్.కె మస్తాన్ వలిని శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, ఎద్దుల హరినాథ్ రెడ్డి,దుసాని రాజారెడ్డి,కొటాల కృష్ణారెడ్డి, తొట్టి నాగమల్లి రెడ్డి, దుసాని మోహన్ రెడ్డిఎద్దుల శివప్రసాద్ రెడ్డి, ఎద్దుల మదనకుమార్ రెడ్డి , బచ్చులి ప్రభాకర్ రెడ్డి బచ్చిలి సుబ్బిరెడ్డి నాగిరెడ్డి, కుళ్లాయిరెడ్డి, వరకాల శ్రీనివాసులు, మోపురి ఆదినారాయణ, గణేష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రహంతు ల్లా, మధుసూదన్ వరకాల మోహన్, హైదర్ వలీ, షబ్బీర్ ఖాన్, ప్రదీప్, జగదీష్ రెడ్డి, చరణ్ కుమార్ రెడ్డి, అరవింద ,రెడ్డి దేవేంద్ర రెడ్డి ,రమణ నాగరాజు నూరుల్లా బావాపకృద్దీన్,ఆటో హరినాథ్, చింత గింజల రంగప్ప, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేటి నుండి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల, అగళి మండలం ప్రజలకు ఏ.పి.యస్.ఆర్.టి.సి., మడకశిర డిపో వారు సోమవారం నుండి పల్లెవెలుగు సర్వీసును ఉదయం అగళి నుండి మడకశిర, పెనుకొండ మరియు కొత్తచెరువు మీదుగా పుట్టపర్తి కి బస్సు సౌకర్యము ప్రారంబించనున్నారు. తిరిగి అదే బస్సు సర్వీస్ మధ్యాహ్నం ఈ మార్గాన తిరుగును. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా డిపో మేనేజర్ రామసుబ్బయ్య తెలియజేసారు.




# ప్రభాస్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వేడినీటి ప్లాంట్ వితరణ

హిందూపురం మేజర్ న్యూస్:-రెబల్ స్టార్ కృష్ణంరాజు జయంతిని పురస్కరించుకొని ఆదివారం నాడు ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మాతా శిశు వార్డు నందు వేడి నీటి ప్లాంటును ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా అభిమానులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరాం రెడ్డి , సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ప్రభాస్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ వెంకటేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గర్భవతులు, బాలంతులు ప్రభుత్వాసుపత్రి నందు వేడినీళ్ల కోసం ఇబ్బందులు పడుతుంటే ఆసమస్యను పరిష్కారం చేయాలని పెద్ద మనసుతో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమని, హీరోల అభిమానులు బ్యానర్లు కడుతూ హంగామాలు చేయడమే కాకుండా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని ప్రభాస్ అభిమానులు హిందూపురం లోఎన్నో సేవా



కార్యక్రమాలు చేశారని, ఇలాగే ఎల్లవేళలా చేయాలని కొనియాడారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా మిగిలారని ఇతర అభిమాన హీరోల ఫ్యాన్స్ కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి హిందూపురంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదన గోపాల్ రెడ్డి, యువ తేజ, ముసుఫా, శ్రవణ్,రఘు, ఫారుక్, రవి, సాయి ,నితిన్, మూర్తి, మధు తదితర అభిమానులు పాల్గొన్నారు.

# సంసిద్ ఇంటర్‌నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలేవీ?

- నోటీసులతో విద్యాశాఖాధికారులు సరిపెట్టుకుంటారా ?
- వార్డెన్ అచూకి తెలిసిందా... కోర్టుకు హాజరయ్యాడా ?
- వారం రోజులుగా విద్యార్థి సంఘాల ఆందోళనలు
- ధర్నాలు చేసినా మీడియాలో వచ్చినా ఏమౌతుందిలే
- స్కూల్ యాజమాన్యం..



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంత నగరు శివారులోని సంసిద్ ఇంటర్ నేషనల్ స్కూల్లో వార్డెన్ రవిశంకర్ రోజూ మద్యం తాగి పదవ తరగతి విద్యార్థులను ఇష్టానుసారంగా వాతలు పడేలా చితకబాదుతూ చిత్రహింసలకు గురిచేసిన విషయం గత నెల జనవరి 29న వెలుగులోకి వెచ్చింది. విద్యార్థులు తల్లితండ్రులు, విద్యార్థి సంఘాలు సంసిద్ స్కూల్ వద్దకు చేరుకుని సంబంధిత వార్డెన్ రవిశంకర్‌కు నిలదీసేందుకు ప్రయత్నించగా అప్పటికే ఈ విషయాన్ని వార్డెన్ పసిగట్టి పరారయ్యాడు. విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థి సంఘాలు వార్డెన్ రూమ్‌కు వెళ్లి పరిశీలించగా వందలాది మద్యంబాటిళ్లు కుప్పలు తెప్పలుగా ఉండటాన్ని గమినించి ఆశ్చర్యపోయారు. సంసిద్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌ను బార్‌కేంద్రంగా మార్చి వార్డెన్ మద్యం మత్తులో రోజు విద్యార్థులపై చేస్తున్న దాడులు చేయడంపై విద్యార్థి సంఘాలు, విద్యార్థులు తల్లితండ్రులు అదే రోజు స్కూల్ వద్దనే ధర్నా నిర్వహించారు. వెంటనే డిప్యూటి డిఈవో శ్రీనివాసులు స్కూల్ వద్దకు చేరుకుని పదవ తరగతి విద్యార్థులను విచారించి రిపోర్టును డిఈవో వి.నాగరాజుకు అందచేశారు. డిఈవో వి.నాగరాజు నోటిసులు తయారు చేసి సంసిద్ స్కూల్ యాజమన్యంకు అందచేశారు. అనంతపురము రూరల్ పోలీసులు కూడా సంసిద్ పాఠశాలను పరిశీలించి పరారైన వార్డెన్ రవిశంకర్‌పై కేసు నమోదు చేశారు. అయితే ఇంత వరకు సంసిద్ ఇంటర్‌నేషనల్ స్కూల్ యాజమన్యంపై అధికారికంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారు, తీసుకుంటారు అనేది విద్యాశాఖాధికారులు ఎక్కడ అధికారిక ప్రకటన చేయకపోవడంపై అనేక అనుమానాలకు తావిస్తోంది. వార్డెన్ రవిశంకర్ పరారై దాదాపు వారం రోజులవుతుంది. వార్టెన్ దొరికాడా లేదా....న్యాయవాది ద్వారా కోర్టుకు హాజరయ్యాడా అన్నది పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సింది ఉంది. అయితే గత వారం రోజులుగా విద్యార్థి సంఘాలు సంసిద్ పాఠశాల యాజమన్యంపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆర్జేడి స్పందించి క్రిమినల్ కేసు నమోదు చేసి గుర్తింపు రద్దు చేయాలని నగరంలో అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తూ డిమాండ్ చేస్తున్నాయి. వార్డెన్‌పై ముందే చెప్పిన పట్టించుకోని స్కూల్ యాజమన్యం, ప్రిన్సిపల్ సంసిద్ ఇంటర్ నేషనల్ స్కూల్లో వార్డెన్‌గా పనిచేస్తున్న రవిశంకర్ రోజు మద్యం తాగి వచ్చి తీవ్రంగా కొడుతున్నాడని విద్యార్థులు స్కూల్ యాజమన్యంకు, ప్రిన్సిపల్‌కు పలు మార్లు విన్నవించినా ఏ మాత్రం స్పందించలేదని విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. అదే స్కూల్ ఫీజు కట్టడం కాస్తా ఆలస్యమైతేనే విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్లు చేసి వెంటనే ఫీజు కట్టించుకోవడంపై స్కూల్ యాజమన్యంకు, ప్రిన్సిపల్‌కు ఉన్న ప్రత్యేక శ్రద్ధ విద్యార్థులను రక్తగాయాలు, వాతలు పడేలా వార్డెన్ కొడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని అని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కేవలం ఇంటర్ నేషనల్ స్కూల్ పేరుతో సంసిద్ స్కూల్ యాజమన్యం విద్యార్థుల తల్లితండ్రుల నుంచి లక్షలాది రూపాయిలు ఫీజులు వసూలు చేస్తూ స్కూల్‌ను వ్యాపార కేంద్రంగా మార్చి కోట్ల రూపాయిలు దోపిడి చేస్తూ విద్యార్థులకు చదువు, సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. వార్డెన్‌తో పాటు స్కూల్ ప్రిన్సిపల్, యాజమన్యంపై కూడా పోలీసులు కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. స్కూల్లో జరిగిన తప్పును సరిదిద్దుకోకుండా ఆ స్కూల్ చైర్మన్ ఏదో చిన్న తప్పు జరిగిందిలే..... ఏ మౌతుందిలే...ఏమి చేసుకుంటారులే...... అనే నిర్లక్ష్యంగా ధర్నాలు చేస్తున్న విద్యార్థి సంఘాలు, న్యూస్ కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాపై చిందులు తొక్కడం చూస్తుంటే వారి నిర్లక్ష్యం, ఆహంకారాన్ని తెలియజేస్తుంది.

## ఆర్జేడికి రిపోర్టు పంపించాం

**- డిఈవో నాగరాజు**



సంసిద్ ఇంటర్‌నేషనల్ స్కూల్లో జరిగిన ఘటనకు సంబంధించి డిప్యూటి డిఈవో, తాను పూర్తి విచారణ చేసి ఆర్జేడికి రిపొర్టు పంపించాం. ఆ స్కూల్ సెంట్రల్ సిలబస్ కావడంతో సంబంధిత అధికారులకు తెలియజేశాం. తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంసిద్ ఇంటర్ నేషనల్ స్కూల్‌పై చర్యలు ఉంటాయి.

# బీసీల అభివృద్ధి టిడిపి ఎజెండా

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి,ఆలం నరసనాయుడు , జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కిష్టయ్య ఆధ్వర్యంలో ఆదివారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. శింగనమల నియోజకవర్గ అబ్జార్వ్ గుర్రప్ప నాయుడు , టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు , జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు మాజీజడ్పీటీసీ కాటప్పగారి రామలింగారెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి పర్వాతనేని శ్రీధర్ బాబు , మండల కన్వీనర్ అశోక్ కుమార్,బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి నాగరాజు , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, కేశన్న,ఎస్ నారాయణ స్వామి, మాజీ ఎంపీపీ వెంకటేశు , మల్లికార్జున రెడ్డి , అదిశేషయ్య,బెస్త నారాయణస్వామి,



మాజీ ఎంపీటీసీ నారాయణ స్వామి, భూసి, హరి, బాబాయ్య, చిత్తంబారి,నరేంద్రయాదవ్, బోలె అక్కులప్ప , రామకృష్ణ రెడ్డి , తిప్పన్న ,మలేష్ , వన్నూర్ పరుశురాం , కొయ్యగుర పెద్దన్న మరియు తదితర టీడీపీ బీసీ నాయకులు, మండల టీడీపీ నాయకులు, పెద్దయేతున్న టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పుట్టపర్తి' ఎమ్మెల్యే టికెట్ రేస్‌లో బ్లూమూన్ శివశంకర్

- జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ నుండి స్పష్టమైన హామీ
- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న శివశంకర్
- టిడిపి - జనసేన పొత్తులో భాగంగా కేటాయించే అవకాశం ?
- జనసేన ప్రకటించే తొలిజాబితాలో చోటు...!



**కదిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉపాధ్యాయుడు సాఫీగా జీవితం గడిపేయచ్చు... ఆయనలో ఏదో కొదవ...పేదలకు తనవంతు సహాయ సహకారాలు అందించాలనే సంకల్పం దృఢంగా మదిలో ఉండిపోయింది. దీనితో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి, విద్యా సంస్థను నెలకొల్పారు. అంచెలంచెలుగా ఆ విద్యా సంస్థ ప్రముఖ విద్యా సంస్థగా ఎదిగింది. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్, డిగ్రీ, డీఎడ్ కళాశాలలను నెలకొల్పారు. పేద విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విలువైన విద్యను అందజేస్తూ అందరికీ చేత శభాష్ అని పించుకుంటున్నారు. ఆయన ఎవరో కాదు బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత మంచి శివశంకర్. శ్రేయోభిలాషులు, మిత్రుల విజ్ఞప్తి మేరకు ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలోకి చేరారు. టిడిపి-జనసేన పొత్తులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం జనసేనకు కేటాయించే అవకాశం మెండుగా ఉన్నట్లు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చర్చ నడుస్తోంది. పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక నియోజకవర్గం జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నందున ధర్మవరం కేటాయిస్తారనే ఊహాగానాలు వచ్చినప్పటికీ టిడిపి అధినేత చంద్రబాబు ధర్మవరం టికెట్ వరదాపురం సూరి, పరిటాల కుటుంబానికి కేటాయించే అవకాశం ఉంది. హిందూపురం, పెనుకొండ, కదిరి, మడకశిర, రాప్తాడు, అభ్యర్థుల ఎంపిక కొలిక్కివచ్చింది. ఇటీవల కాలంలో చంద్రబాబు నాయుడు ఓ సభలో పొత్తులో భాగంగా సీనియర్లు త్యాగాలు చేయాల్సిన అవసరం ఉందని, వారికి ప్రభుత్వంలో సముచితమైన స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో జనసేనకు ఒక సీటు ఇచ్చే అవకాశం ఉన్నందున పుట్టపర్తి నియోజకవర్గం ను జనసేనకు కేటాయించాలని ఇప్పటికే పవన్‌కళ్యాణ్ దృష్టికి ఉమ్మడి జిల్లా పార్టీ నేతలు తీసుకెళ్లినట్లు సమాచారం. ఆయన కూడా సానుకూలంగా స్పందించి, ఈవిషయం చంద్రబాబుతో చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

**విస్తృతంగా పర్యటిస్తున్న శివశంకర్..**

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు శివశంకర్ విస్తృతంగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ.. ఆ పార్టీ కార్యకర్తలకు కొండంత భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పర్యటిస్తూ టిడిపి, జనసేన పార్టీ నాయకుల మద్దతు కోరినట్లు సమాచారం. ఇటీవల కాలం లో పార్టీ చేపట్టిన పార్యక్రమాలలో పాల్గొని వైకాపా ప్రభుత్వం అవలంభి స్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నా రు. పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరిన శివశంకర్ పేదలకు అండగా నిలబడుతూ ఆ పార్టీ కార్యకర్తలు కష్టాలను గుర్తించి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

**సేవా తత్పరుడు శివశంకర్**

ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందక పోవచ్చు.. కానీ ఆయన విద్యా సంస్థలో పనిచేసే ఉద్యోగులకు మాత్రం ఒకటో తేదీనే జీతాలు అందజేస్తూ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న సేవాతత్పరుడు శివశంకర్ అని. అలాంటి నాయకుడిని శాసన సభకు పంపితే బాగుంటుందని రాజకీయ విశ్లేషకుల మాట. కరోనా విపత్కర పరిస్థితులలో తనవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో రోటరీక్లబ్ అధ్యక్షులుగా ఉంటూ పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికీ వివిధ ప్రాంతాలలోపేద విద్యార్థులకు విద్యా, ఆర్థికపరంగా తోడ్పాటు అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు.

**తొలి జాబితాలో పేరుండే అవకాశం..**

టిడిపి-జనసేన ప్రకటించే తొలిజాబితాలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా శివశంకర్ పేరుండే అవకాశం ఎక్కువగా ఉందన్న చర్చ జిల్లా వ్యాప్తంగా విన్పిస్తోంది. ఇప్పటికే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆ పార్టీ నాయకులు తెలుపుతున్నారు. రెండు, మూడు రోజులలో తొలిజాబితా ప్రకటించే అవకాశం ఉండడంతో పార్టీ కార్యకర్తలలో టెన్షన్ వాతావరణం నెలకొంది. రెండు రోజులలో పార్టీ కార్యాలయానికి రావాలని ఇప్పటికే శివశంకర్‌కు అధిష్టానం నుండి పిలుపు వచ్చినట్లు సమాచారం.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116




## తారురోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే...

తలుపుల, మేజర్ న్యూస్ : మండలంలోని జ్యోతి వాండ్లపల్లి నుండి చెరువుమరవపల్లి వయా కొవ్వూరివాండ్ల పల్లి వరకు రూ. 204 లక్షలు, తలుపుల మండలం నుంచి వెలిచలమల మెయిన్ రోడ్డు దిగువ బై గారి పల్లి వరకు రూ. 15 లక్షలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డు ను ఆదివారం కదిరి శాసనస భ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే రాష్ట్రాన్ని రోల్ మోడల్ రాష్ట్రంగా తీర్చి దిద్దారన్నారు. కదిరి నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు 100 సంవత్స రాల పాటు మన్నిక కలిగిన రహదా రులను నిర్మించి, ప్రజ ల మ న్ననలు పొందారాన్నారు. జగనన్న అభివృద్ధి సంక్షేమం రెండు రెం డు కళ్ళుగా భావించి రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి పదవీ విరమణ సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం నారాయణపురం పిఎస్ ప్రధానోపాధ్యాయుడు హెచ్. జగన్నాథ ప్రసాద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం నగరంలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు డి. ప్రభాకర్,అనంతపురం రూరల్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, పూర్ణచంద్ర, నాయకులు వన్నప్ప, తిప్పేస్వామి, ఓబన్న, గంగాధర్, గోవర్ధన్, లక్ష్మన్న, గురుప్రసాద్ తదితరులు పాల్గొని ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ ప్రసాద్‌కు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ్ ఉపాధ్యాయ వృత్తిలో అందించిన సేవలను కొనియాడారు.



# బీసీల ద్రోహి వైసీపీకి బుద్ధి చెప్పండి

- ఐదేళ్లలో బీసీలు అనుభవించిన కష్టాలు వర్ణణాతీతం
- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బీసీలకు న్యాయం
- జయహో బీసీ సభల్లో మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలు పడ్డ ఇబ్బందులు అన్ని ఇన్ని కావని.. ఇప్పుడు ఆ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు రాప్తాడు నియోజకవర్గం లోని చెన్నేకొత్తపల్లి, అనంతపురం రూరల్ మండలాల్లో జయహో బీసీ సభలు అట్టహాసంగా సాగాయి. ఉదయం చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బీసీలు ర్యాలీ నిర్వహించారు. హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో బీసీ సభ నిర్వహించారు. సాయంత్రం అనంతపురం రూరల్ మండల పరిధిలోని సిండికేట్ నగర్ లో జయహో బీసీ సభ నిర్వహించారు. ముందుగా ఇక్కడ కూడా మాజీ మంత్రి పరిటాల సునీతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీగా తరలివచ్చిన కార్యకర్తల నడుమ సభ జరిగింది. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ మొదటి నుంచి బీసీల పక్షపాతిగా పరిటాల రవి పేరు తెచ్చుకున్నారన్నారు. బీసీలకు ఏ కష్టం వచ్చినా ఆయన ముందు ఉండేవారన్నారు. చాలా ప్రాంతాల్లో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పరిటాల రవి అండగా నిలిచి వారికి సహకారం అందించారని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బీసీలకు అత్యధిక ప్రాధాన్యమిస్తోందని సునీత అన్నారు. ఆరోజు బీసీలకు రుణాలు ఇచ్చినా, కుల వృత్తుల వారికి పనిముట్లు ఇచ్చినా అది ఒక తెలుగుదేశంకే సాధ్యమైందన్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. ఆ రోజు జగన్ చెప్పిన మాటలు విని కొంతమంది ఓట్లు వేసినందుకు చాలా బాధపడుతున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల దగ్గర నుంచి అన్ని రంగాల వారు మరీ ముఖ్యంగా బీసీలు ఆధారపడ్డ అన్ని పనులు దెబ్బతిన్నాయని సునీత అన్నారు. ఇక



రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుల వలన అనేకమంది బీసీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెన్నేకొత్తపల్లిలోని శివారెడ్డి దాబా లో ఎమ్మెల్యే సోదరుడు సెటిల్మెంట్లు చేస్తూ ఎంతో మంది బీసీలకు అన్యాయం చేశారన్నారు. బీసీల నుం చి భూములు లాక్కోవడం వారి ఆస్తులు లాక్కోవడం వంటి చర్యలతో భయభ్రాంతులకు గురి చేశారన్నారు. కొందరు అధికారులు కూడా వారికి వంత పడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే సోదరులు చెప్పినట్లు చాలామందికి అన్యా యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఎస్ఐలు, సిఐలు కూడా వారికి కొమ్ము కాసి అమాయకులను ఇబ్బంది పెట్టారన్నారు. ఇలాంటి వారిని కచ్చితంగా తాము గుర్తుపెట్టుకుంటామన్నారు. వారు ఎక్కడికి వెళ్లినా తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వలన పేరూరు డ్యామ్ కు నీరు రాకుండా పోయిందన్నారు. ఆరోజు తాము 804 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేయిస్తే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగు కూడా ముందుకు పడలేద న్నారు. అలాగే పరిశ్రమలు తీసుకొస్తామని పేదలకు ఇల్లు నిర్మిస్తామని మోసం చేసిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అంటూ విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకి ముఖ్యంగా బీసీలకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలు తీసుకొస్తామని సునీత హామీ ఇచ్చారు. మరోవైపు టిడిపి ఇటీవల ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోకు సంబంధించిన పథకాల గురించి కూడా వివరించారు. బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టం తీసుకొస్తామని సునీత అన్నారు. ఎన్నికలకు ఇక ఎన్నో రోజులు లేవని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికలవరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆ తర్వాత ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు.

# మధురాతి మధురం ఆ తీపి జ్ఞాపకాలు

**- బిఎస్ఆర్ పాఠశాల పూర్వ విద్యార్థులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మధురాతి మధురం ఆ తీపి జ్ఞాపకాలు అని 1998-99 బ్యాచ్కు చెందిన బిఎస్సార్ పాఠశాల పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని వారు ఏర్పాటు చేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత ఒక్కటైనా పూర్వ విద్యార్థుల కలయికల యొక్క ఆనంద సంతోషాలు వెలకట్టలేనివిగా వారు తెలుసుకున్నారు. ఈ కలయిక అపురూప ఘట్టము అని విద్యార్థులు తమ సంతోష శుభాకాంక్షలు కూడా తెలియజేస్తున్నారు. ఒకరినొకరు చూసుకుని మురిసిపోయిన పాత స్నేహితుల యొక్క ఆనందం హద్దులు దాటిపోయాయి. కల్మషం లేని ఆ జ్ఞాపకాలను నాడు పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను నాడు నేరుగా చూస్తూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని తమ తీపి జ్ఞాపకాలను తెలుపుకున్నారు. ఈ కలయికలో వారి కళ్ళల్లో నీరు తిరుగుతూ ఓవైపు ఆనందం మరోవైపు ఉద్వేగం మాటల్లో వర్ణించలేని కార్యక్రమముగా కొనసాగింది. ఆత్మీయ సమ్మేళనంలో ఉద్వేగ భరితమైన ఘట్టము కనిపించడంతో సంతోషానికి ఆనంద భాష్పాలు వెలిసాయి. ఈ పూర్వ విద్యార్థుల్లో కొంతమంది వివిధ రంగాలలో సిరపడ్డారు. కొంతమంది ఉపాధ్యాయులు, రాజకీయలు, మీడియా ప్రతినిధులుగా బ్యాంకు ఉద్యోగులుగా , వ్యాపారవేత్తలుగా ,చేనేత వృత్తులు ఇలా అనేక రంగాల్లో స్థిరపడి వారి పాత జ్ఞాపకాలను వారితో పంచుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత ఒక పథకం ప్రకారం అందరికీ సమాచారాన్ని అందిస్తూ నేడు ఇటువంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వారు గర్విసు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులైన శ్రీనివాస్ రెడ్డి, రాంప్రసాద్, యజ్ఞన్న లను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి పూర్వ విద్యార్థుల సభ నిర్వహించడం, ఇలాంటి క్షణాలు రావడం మా జీవితంలో మరువలేనిదని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మీరు చదువుకున్న పాఠశాలను మరువరాదని, తల్లిదండ్రులకు తమదైన శైలిలో సేవలు అందించాలని, చదువుకున్న పాఠశాలకు కొంతవరకు విరాళాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి పాటు పడాలని వారు తెలిపారు. ప్రతి శిష్యులకు గురువు తో పాటు తల్లిదండ్రుల యొక్క ఆశీస్సులు జీవితాంతం ఉంటాయని మంచి మార్గంలో నడిచినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. చివరిగా అందరూ ఒకింత కన్నీటితో మళ్ళీ కలుద్దాం అంటూ తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది కు పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలి

**- స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధిపై వాటి లక్షణాలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి, ఆ కలంకాన్ని తగ్గించాలని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారము నాడు క్యాన్సర్ డే సందర్భంగా వారు ప్రజలకు పలు విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 4వ తేదీన క్యాన్సర్ డే జరుపుకుంటున్నామని, క్యాన్సర్లు బాధల అన్యాయాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో నాటి వైద్యరంగం ముందుకు వెళుతున్న గని తెలిపారు. ముందు దశలోనే క్యాన్సర్ని గుర్తించి సకాలంలో వైద్య చికిత్సలను పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సోషల్ మీడియా ప్రింట్ అండ్ వారు ప్రచారాల్లో ప్రజల్లో అధికంగా తీసుకొని వెళ్లాలని తెలిపారు. నేడు దేశంలో వందల్లో కేసులు నమోదవుతున్నాయని, క్యాన్సర్ అనేది వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలపై విపరీతమైన శారీరక భావోద్వేగ ఆర్థిక ఒత్తిడిని కలిగించే నిరంతర భారంగా మారిందన్నారు. నేడు రోగ నిర్ధారణ చేయబడిన వారి సంఖ్య అధికార లెక్కల ప్రకారం 50 శాతం కు ఉందని తెలిపారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించి వాటికి ముగింపు పలకాలని తెలిపారు. క్యాన్సర్ను ఎంత త్వరగా గుర్తించగలిగితే అంత త్వరగా న్యాయం చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మానవ శరీరంలోని అన్ని కణాలు ఆఖరుకు రక్తంతో సహా అన్ని అవయవాలకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. మానవ శరీరం లక్షల కోట్ల కణాలతో నిర్మితమైనదని తెలిపారు. క్యాన్సర్ చికిత్సలలో శాస్త్ర చికిత్స విధానములు క్యూ రేటివ్ సర్జరీ ద్వారా క్యాన్సర్ గడ్డలను పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. పురుషుల్లోప్రొ స్టేట్ క్యాన్సర్ను 60 ఏళ్లు దాటిన వారిలో క్యాన్సర్ సాధారణంగా కనపడుతుందన్నారు. నోటి క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. కావున ప్రజలు క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డికి అపజయం తప్పదు

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అపజయం తప్పదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు మీడియాపై తిట్టడానికే వారు సభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయి మరిచి మాట్లాడడం తగదని వారు హితవు పలికారు. ఇక కేవలం రెండు నెలల్లో జగన్ రెడ్డి పలాయనం సిద్దగించడానికి సిద్ధంగా ఉండాలంటూ తెలిపారు. తదుపరి ముఖ్యమంత్రి పైన మంత్రుల పైన వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరు జిల్లా దొందులూరు సభలో టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలకు వారు ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి గత నాలుగు సంవత్సరాలుగా ఉత్తర ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. ఐదు లక్షల దాకా డీఎస్సీ పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉంటే కేవలం 6,100 నోరు పోస్టులు మాత్రమే నోటిఫికేషన్ వదలడం ఏమిటని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ప్రతి ఏడాది మెగా డీఎస్సీ వదులుతామని జాబ్ క్యాలెండర్లు విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేయడం కాదా? అని వారు మండిపడ్డారు. ముఖ్యమంత్రితో పాటు విజయసాయిరెడ్డి, సజ్జన రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డిలు రాష్ట్రములో దుష్టశక్తుల్లాగా తయారై రాష్ట్రాన్ని నాశనం చేయడం జరిగిందని వారు మండిపడ్డారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రతిపక్షాలు చూస్తూ ఊరుకోమని, బెదిరేది లేదని వారు సవాల్ విసిరారు. మీ పార్టీ నాయకులే నీ సొంత చెల్లెలు షర్మిలపై వ్యక్తిగత దూషణలకు దిగుతుంటే ఏమీ మాట్లాడలేని దౌర్భాగ్య స్థితిలో నేడు ముఖ్యమంత్రి ఉన్నారని తెలిపారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు ప్రభుత్వం రావడం ఖాయమని వారు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైయస్సార్ పార్టీ పైన విసుకు చెందారని, రాష్ట్ర ప్రజల ఓటుతో ముఖ్యమంత్రిని గద్దెకించడం ఖాయమని తెలిపారు. అదేవిధంగా రాయలసీమలో పరిశ్రమలను తీసుకొని వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తప్పక కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు.

## పల్లకి సేవలో ఊరేగిన శాంతకళ చౌడేశ్వరి దేవి

**- ఆలయ కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బివి రమణ, బండి నాగరాజు, గౌరవ అధ్యక్షులు, కోశాధికారి దాసరి వెంకటేశులు (చిట్టి) సిరివెళ్ల రాధాకృష్ణ మామిళ్ళ అశ్వత్థ నారాయణ ఆధ్వర్యంలో అమ్మవారికి పల్లకి సేవా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ పూలలతో చక్కటి అలంకారాన్ని గావించి, అర్చకులు కమిటీ భక్తాదుల నడుమ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో పల్లకి లో ఆశీనులు చేసి, ఊరేగించారు. అనంతరం మహిళలు శాంతి కల చౌడేశ్వరి దేవి పారాయణంతో పాటు, అమ్మవారి సంకీర్తనలు కూడా పాడారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వందలాదిమంది కుల బాంధవులు విచ్చేయడం జరుగుతుంది. తదుపరి తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగిసింది.

## ప్రజ్ఞా వికాస్ పరీక్ష విజయవంతం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాస్ పరీక్షలు విజయవంతం కావడం జరిగిందని, పదవ తరగతి నమూనా పరీక్ష స్థానిక వాసవి బాలికల జూనియర్ కళాశాల లో జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామాలయం తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత గా నామాల నాగార్జున వహించాగా, ముఖ్య అతిథులుగా ధర్మవరం పట్టణ 1 టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి , విజయలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ మదన్ మోహన్, వాసవి బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఈశ్వరయ్య, ఏ ఐ ఎల్ యు జిల్లా ఉపాధ్యక్షుడు ఇడప బత్తిని ప్రసాద్ హాజరై ప్రజా వికాస్ పరీక్షల యొక్క ప్రాధాన్యతను వివరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, డాక్టర్ మదన్మోహన్, వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోవడానికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కార్యక్రమానికి అభినందిస్తున్నాం అని, విద్యార్థులు అందరూ సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులందరూ కూడా పరీక్షల సమయంలో చదువుతోపాటు ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త తీసుకోవాలని, బయట తిండి పదార్థాలు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, శ్రద్ధతో వారి పరీక్షలన్నీ కూడా విజయవంతం చేయాలని, చదువు పట్ల అశ్రద్ధ పనికిరాదని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబాజన్, దామోదర్, ఎస్పీఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు సాకే హరికుమార్, పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞా వికాస్ పరీక్షను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా వికాస్ పరీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం నామాల నాగార్జున మాట్లాడుతూ త్వరలో పదవ తరగతి విద్యార్థులకు జరగబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులకు అవగాహన రావడానికి పరీక్షలంటే భయం పోవడానికి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన పట్టణంలోని శ్రీ వాసవి బాలికల జూనియర్ కళాశాలలో పదవ తరగతి నమూనా పరీక్ష నిర్వహిస్తున్నా మనీ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినీయులు అందరూ ఈ పరీక్షకు హాజరై జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కనుమ దామోదర్, నాయకులు మహేష్, సాయి పాల్గొన్నారు.

# పార్టీజెండా పట్టని వ్యక్తి వైసీపీ అభ్యర్థి

- కులాలు, మతాలు అడ్డుపెట్టుకొని రాజకీయాలు
- ముస్లింలు ఆలోచన చేసుకోవాలి
- బీడి కార్మికుల జీవితాలలో మార్పులుతీసుకొస్తా
- కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్



మాట్లాడుతున్న తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్‌న్యూస్ : కనీసం పార్టీ జెండా పట్టని వ్యక్తిని వైసీపీ అభ్యర్థిగా పెడుతున్నారంటే ప్రజలు తిక్కోలులే అని, ఓటు వేస్తారులే అనుకొంటున్నారని, ప్రజలు ఆలోచన చేసుకోవాలని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని నిజాంవలీ కాలనీలోని 13, 14,15 వార్డులలోని వైసీపీకి చెందిన 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మొదటగా కదిరి పట్టణంలో పెద్ద ఎత్తున దిచక్ర వాహనాలతో తెదేపా నాయకులు ర్యాలీగా నిర్వహించారు. వారందరికీ కందికుంట వెంకటప్రసాద్, నాయకులు పవన్‌కమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కందికుంట మాట్లాడుతూ నిజాంవలీ కాలనీలో పేదలు నివశిస్తున్న ప్రాంతమని, ఈప్రాంతంపై ప్రత్యేకమైన అభిమానం తనకుందని, గత ప్రభుత్వంలో ముగ్గురు టిడిపి కౌన్సిలర్లను గెలిపించారని, 2019 ఎన్నికలలో నాపై మీరు చిన్నచూపు చూశారని, నొప్పి ఉండొచ్చు కానీ పట్టించకోలేదన్నారు. ప్రజలలో గౌరవం, వారి జీవితాలలో మార్పులు తీసుకురావడానికే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున వార్డులలో అభివృద్ధి జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర చరిత్రలో ఏనాడు లేనివిధంగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం దగ్గర మున్సిపాల్టీలకు రూ. 2వేల కోట్లు తీసుకొచ్చారన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులు మిగిలివుంటే తర్వాత వచ్చిన ప్రభుత్వం రోడ్డు నిర్మాణాలు చేపట్టిందన్నారు. నమస్కరిస్తుంటే.. తిరస్కరిస్తున్నారని ఈ సారైనా నమస్కారానికి డబుల్ నమస్కారం చేయాలన్నారు. పేద కుటుంబాలకు కష్టం వచ్చినప్పుడు తనవంతుగా అండగా ఉంటూ ముందుండి నిలబడుతున్నానన్నారు. అభివృద్ధి ఓ వైపు అసరా అనేది అన్ని విధాలుగా ఆదుకొంటూ వస్తునామన్నారు. నాలుగున్నర సంవత్సర కాలంలో ఈప్రాంతంలో చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. జగన్ ఒక్కటే నమ్ముతున్నాడు..డబ్బులిస్తే ఓట్లు వేస్తారులే అని భ్రమలో ఉన్నారని, ఆయనలో ఎంత అహంకారం ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కుల,మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ముస్లిం సోదరులు గత ఎన్నికలలో జగన్ చెప్పిన మాటలను నమ్మి గంపగుర్తుగా ఓట్లు వేశారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత మైనార్టీలపై దాడులు మితిమీరి పోయాయన్నారు. నంద్యాలలో మైనార్టీ కుటుంబం అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లు భరించలేక రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లిలో మద్యం రేట్లపై ప్రశ్నించినందుకు మైనార్టీ వ్యక్తిని చంపేశారన్నారు. దళిత డాక్టర్ మాస్క్ అడిగితే స్టేషన్‌కు తరలించి విచక్షణ రహితంగా కొట్టించారని ఆరోపించారు. ఇలా చెప్పుకొంటూ పోతే అన్ని వర్గాలపైన దాడులు జరుగుతున్నా జగన్మోహన్‌రెడ్డి చూసి చూడనట్లు వ్యవహరించన్నారు. ప్రజలు వీటిన్నింటిని గమనించాలని, మరోసారి మోసం చేయడానికి సిద్దమంటున్నాడు. అహంకార పూరితంగా కుల, మతాలను అడ్డుపెట్టుకొని రూ. 3వేల కోట్లు ఖర్చు పెట్టి అధికారంలోకి రావాలని తపన పడుతున్నారని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో అత్యంత పేదవాడు ఎవరైన ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డే అన్నారు. తండ్రి అధికారంను అడ్డుపెట్టుకొని రూ. 43వేలకోట్ల అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి ముఖ్య మంత్రి మనకు అవసరమా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని బంగాళ ఖాతంలో కలిపే వరకు రాష్ట్రంలో అభివృద్ధి జరగదు.. సంక్షేమ పథకాలు అందవు.. కార్మికులు ఇసుక దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ నాయకులు మద్యం, మట్టి వ్యాపారం చేసుకొంటూ కోట్లకు పడగెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గంజాయి విచ్చల విడిగా సరఫరా చేస్తూ యువతను మత్తులో దింపుతున్నారని, దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు మాత్రం రాష్ట్రంవైపు చూపుతున్నాయన్నారు. రాష్ట్ర రాజధానిని సర్వ నాశనం, పోలవరం ప్రాజెక్టును ఎపలికూర్తి చేయలేక చేతులెత్తేశారని, మద్యపానం నిషేదం చేస్తామని ప్రగల్బాలు పలికి హామీ నెరవేరుతేనే వచ్చే ఎన్నికలలో ఓట్లు అడుగుతానని హామీ ఇచ్చి అందరిని ముంచేశారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పవన్‌కుమార్‌రెడ్డితో పాటు క్రిష్ణమూర్తి, అహ్మద్‌వలీ, పట్టణా అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, షేక్ బాబ్‌జాన్, ఆయూబ్, ఇనాయత్, సులేమాన్, జిలాన్, కౌన్సిలర్ మహబూబ్‌బాషా, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విభజన హామీల అమలు ఎజెండాతో ఎన్నికల బరిలోకి వెళతాం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు జంగా గౌతమ్



మడకశిర మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రం కు ప్రత్యేక హోదా, విభజన హామీలను నెరవేర్చడమే ప్రధానఎజెండాగా చేసుకుని ఎన్నికల బరిలో ప్రజల్లోకి వెళతామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీవర్కింగ్ కమిటీ అధ్యక్షుడు జంగా గౌతమ్,పిసిసి జనరల్ సెక్రెటరీ రామకృష్ణ యాదవ్ లు పేర్కొన్నారు. ఆదివారం మడకశిర పట్టణంలో ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అందరు ఉద్యోమంలా ఉద్యమించి కదిలితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జనుల భవిషత్ బంగారు మయంకు చేసుకోవచ్చని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. అలా కదిలి వచ్చే ప్రజా ఉద్యమం కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, ఇండియా కూటములోను నాయకత్వం వహిస్తుందని పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో పార్లమెంట్ సభలో రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కాంక్షిస్తు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక హోదా అంశాన్ని లేవనెత్తారని వారు సందర్భంగా గుర్తు చేశారు.వైకాపా పార్టీకి అధికారమదం, కందకావరంతోకళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ అధ్యక్షురాలు అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పై సత్యదూర ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను, ఈ ప్రభుత్వం చేయలేని పనులను ,దృష్టికి తీసుకువెళ్తే వాటికిసమాధానం చెప్పలేకుండా షర్మిలపై వ్యక్తిగతంగా దూషిస్తూ, అనైతిక చర్యలకు పాల్పడుతూ జగన్ మోహన్ రెడ్డి ఓటమిని పరోక్షంగా అంగీకరిస్తున్నా రని ఆయన ఆరోపించారు.వైయస్ షర్మిలను, చినాన్న దివంగత వివేకానంద రెడ్డి కుమార్తె సునీత లపై సోషల్ మీడియా ద్వారా,చేస్తున్న ట్రోల్స్ ని, మహిళలపై చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ స్పందిస్తూ నేను, యావత్తు కాంగ్రెస్ పార్టీ మొత్తం మీ వెంట ఉంటుంది ముందుకు సాగండి అంటూనే ఇలాంటి అనైతిక చర్యలు పిరికి చర్యలుగా అభివర్ణిస్తూ ట్వీట్ చేశారని ఈ సందర్భంగాగుర్తుచేసారు. పిసిసి జనరల్ సెక్రెటరీ అంబాటిరామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధికి ప్రస్తుత పాలక ప్రభుత్వం పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు మీరు సిద్ధమా అంటూ వైకాపా నేతలకు సవాల్ విసిరారు.గత కాంగ్రెస్ పాలనలో మంత్రిగా పనిచేసిన వారు నేడు వైకాపాలో మంత్రిగా ఉన్నారు, వారు ఎవరైనా సరే చర్చకు సిద్ధమైతే, ఎంత జరిగింది అన్నది ప్రజా బాహుల్యంలో తెలుసుకోవ డానికి షర్మిల పల్లె బాట పేరుతో మడకశిరకు విచ్చేస్తున్నారని రెడిగా వుండండి అనిపిలు పిచ్చారు. షర్మిలమ్మ విస్తృత పర్యటన చేపడుతున్న నేపథ్యంలో వైఎస్ఆర్సిపి నేతలు ఎదురుదాడికి దిగుతుండడం ఆటవికచర్యగా అభివర్ణించారు. మీ పాలనలో అభివృద్ధి విషయంలో చర్చకు రాష్ట్రంలో మీరు ఏ నియోజకవర్గం పేరు చెబితే ఆ ప్రాంతంలోని ఓ బుడ్డోడి అడిగే ప్రశ్నలకు సమాధానం చెబుతారా అంటూ సవాల్ విసిరారు. అపరిమిత రాజకీయ పరిజ్ఞాన అనుభవం, పరిపాలన దక్షిత అలవరుచుకున్నారు కాబట్టే తమ నేత రఘువీరా రెడ్డి కి పదవులు దాసోహం అవుతున్నాయని తెలిపారు. సోమవారం నిర్వహించాల్సిన ఎపిపిసి అధ్యక్షురాలు షర్మిలా పర్యటన అనివార్య కారణాలవల్ల రద్దు అయినట్లు పార్టీ శ్రేణులు,అభిమానులు అపార్థం చేసుకోకుండా అర్థం చేసుకోవాలని త్వరలోనే పర్యటన వివరాలు తెలుపుతామని సహకరించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి మాజీ ఎమ్మెల్యే సుధాకర్, హిందూపురం పార్లమెంటరీ ప్రచార కార్యదర్శి గంగుల వాయి పాళ్యం ప్రభాకర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సొరంగాల నాగరాజు, పట్టణ కన్వీనర్ ప్రసాద్ బాబు , యువజన నాయకుడు సాయి సనత్ తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుడు చంద్రశేఖర్ రెడ్డి వర్ధంతి..

లేపాక్షి మేజర్ న్యూస్:: మండల పరిధిలోని కోడి పల్లి గ్రామానికి చెందిన వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి విధి నిర్వహణలో 14 ఏళ్ల క్రితం నక్సలైట్ల బాంబులకు బలై అమరవీరు డయ్యాడు. శనివారం నాడు ఆయన స్వగ్రామమైన కోడిపల్లి లో వారి మిత్ర బృందం 14వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన తల్లిదండ్రులతో పాటు నాటి గురువులను ఘనంగా సత్కరించారు. ఆయన చోళ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 1998 - 99 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థుల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధాన ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ఉపాధ్యాయులు కలిముల్లా,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతపురము జిల్లా ఎంఈఓ-2 కార్యవర్గం ఎన్నిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత పురంలోని ఉపాధ్యాయ భవనంలో ఆదివారము ఎంఈఓ-2 సమావేశం జిల్లా కార్యవర్గ ఎన్నిక లు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవిచంద్ర ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అద్యక్షులుగా భవాని శంకర్,ప్రధాన కార్యదర్శిగా నారప రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా లింగా నాయక్, కోశాధికా రిగా తిప్పేస్వామి, అసోసియేట్ అధ్యక్షులుగా వెంకట రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి గా సరిత రాణి, కార్యవర్గ సభ్యులుగా ఆర్.ధనలక్ష్మి, యు. తిమ్మప్ప, డి బాబు, శివప్రసాద్, మల్లికార్జున, సనవోర్ భాష , రాష్ట్ర ప్రతినిధులుగా రామచంద్ర, డి.మదన్ మోహన్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ-2 ల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 లు గురుప్రసాద్, హరికృష్ణ, ఓబుళపతి, వి. మల్లికార్జున, మనోహర్, సుబ్బరాయుడు, కుళ్లాయప్ప, రామ గోవిందరెడ్డి , పరమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జువెలరీ షాప్ యజమాని అదృశ్యం



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి గ్రామానికి చెందిన జువెలరీ షాప్ యజమాని శివ కోటా చారి కుమారుడు రవికుమార్ అనే వ్యక్తి ఏడు రోజులుగా కనబడుటలేదు. జనవరి 29వ తేదీ సాయంత్రం 4గంటలకు దుకాణం నుంచి నాకు ఆరోగ్యం బాగా లేదని ఇంటికి పోతానని చెప్పి ఇంటికి రాలేక ఎక్కడికిపోయినట్లు భార్య శైలజ తెలిపింది. వ్యాపారం నిమిత్తం హిరియూరు లేక బెంగళూరు పట్టణ నికి పోయి ఉంటాడనుకొని ఆ దినము రాత్రి 9 గంటలకు ఫోన్ చేయగా నా భర్త నాతో మాట్లాడుతూ నేను ధర్మస్థలం మంజునాథ స్వామి దేవునికి పోతున్నట్లు నా భర్త తెలిపాడు. అయితే ఇప్పటివరకు నా భర్త రవికుమార్ ఇంటికి రాలేదు. నా భర్త నుంచి ఫోన్ కూడా రాలేదు. ప్రస్తుతం నేను ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని వస్తున్నది. అగళి పోలీస్ స్టేషన్లో భార్య శైలజ ఫిర్యాదు చేసింది. ఎవరైనా ఎక్కడైనా నా భర్త రవికుమార్ కనిపించిన దయచేసి ఈ నెంబర్8310741905 కు సమాచారం తెలుపగలరు. నాభర్త జాడ కని పెట్టవలసిందిగా ఆమె పోలీసులను కోరింది.

## వ్యాయామ ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేసేలా చొరవ చూపండి..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడదాం ఆంధ్ర పోటీలలో పాల్గొన్న వ్యాయామ ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర కమిటీ దృష్టికి అనంతపురం, సత్య సాయి జిల్లాల నాయకులు తీసుకువెళ్లారు. ఆదివారం తిరుపతిలో జరిగిన ఆపస్ రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో ప్రభుత్వ సెలవు దినాలలో, సంక్రాంతి సెలవు దినాలలో వ్యాయామ ఉపాధ్యాయులు పనిచేసి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేశారన్నారు. వారికి ఆర్జిత మంజూరు చేసేలా ప్రయత్నం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బి. రాజేంద్రప్రసాద్ ,అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అమర ,చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు ,అనంతపురం జిల్లా మహిళా మహిళా కన్వీనర్ మంజుశ్రీ వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా నాయకులు తెలిపారు.

# కర్పూరి ఠాకూర్ పోరాటపటిమ యువతకు స్ఫూర్తిదాయకం

## - నాయీ బ్రాహ్మణ ఉద్యోగులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారత జాతే గర్వించదగ్గ నేత మన నాయీ బ్రాహ్మణ కులంలో జన్మించడం గర్వించదగ్గ విషయమని పలువురు నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జయమానెమ్మ కళ్యాణ మండపంలో జన నాయక్ కర్పూరీ ఠాకూర్ కు భారతరత్న పురస్కారం లభించిన సందర్భంగా నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రంగయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్డిటి తిప్పేస్వామి, నాయీ బ్రాహ్మణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... స్వాతంత్ర సమరంలో కర్పూరి ఠాకూర్ పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. స్వాతంత్రం అనంతరం రాజకీయంగా క్రమశిక్షణ పట్టుదల అకుంఠిత దీక్షతో ఆయన రెండుసార్లు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. ముఖ్యమంత్రి అయినప్పటికీ నిరాడంబరంగా జీవించారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడు జననాయక్ కు ఆయన 100వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము భారతరత్న ప్రకటించడం యావత్ జాతి గర్వించదగ్గ విషయం అన్నారు. కర్పూరి ఠాగూర్ స్ఫూర్తిని ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు ప్రతినబూనారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు ప్రసాద్, కార్పొరేటర్ శేఖర్ బాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుబ్రమణ్యం శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, పిడుగు శ్రీనివాసులు శ్రీధర్ శివప్రసాద్ పోతుల రాధాకృష్ణ బండి నాగరాజు సత్యనారాయణమ్మ ఉషా దేవి, అన్నపూర్ణమ్మ, హనుమేష్ బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నిరుద్యోగులపై పెట్టిన అక్రమ కేసు తొలగించాలి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పార్టీ కార్యాలయం నందు తెలుగు యువతరాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరిజన నాయకుడు వెంకటప్ప టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనరసిం హ, జిల్లా అధ్యక్షులు ధనుంజయ నాయుడు విలేకరులసమావేశంబిలి బినిన్నటి రోజున డీఎస్సీ కి సంబంధించిన నిరుద్యోగులు వైయస్సార్ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికే షన్ 6100 పోస్టులలో అనంతపురం జిల్లా అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది అంటూ నగరంలోశాంతియుతంగా అభ్యర్థులందరూ ర్యాలీతో వెళ్ళి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టగా న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించేది పోయి అక్కడ నిరసన తెలిపిన వారి పైన జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి ఆఖరుకు నిరుపేద నిరుద్యోగుల గొంతు నొక్కాలని చూడడం చాలా అన్యాయం అంటు ఈరోజు ఎన్నికలు వస్తున్న తరుణంలో నీచ రాజకీయాలు చేస్తూన్నారు. ఇది నిరుద్యోగుల దగా డిఎస్సీ తప్ప వేరొకటి లేదు అనంతపురం ఉమ్మడి జిల్లాలో 4సం లుగ డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులకు కోచింగ్ లకు వెళ్లి అర్హత పొందిన వారు దాదాపు 8 వేల మందికి పైగా ఉండగా ఈరోజు డీఎస్సీ విడుదలలో కేవలం 4పోస్టులే ఎస్జీటీలు ఉండటం ఎంతవరకు సమంజసం అంటూ ప్రతి ఒక్క డీఎస్సీ అర్హత పొందిన అభ్యర్థులు అర్ధనాదాలు జగన్ రెడ్డికి వినిపించలేదా అంటూ వెంటనే 28 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీను విడుదల చేయాలని నిరుపేద నిరుద్యోగులకు న్యాయం చేయాలని ముక్తకంఠంతో ప్రభుత్వానికి కోరుతున్నారు. లేని పక్షంలో సీఎం జగన్ పర్యటనలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం అనీ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ జిల్లా అధ్యక్షులు ధనుంజయుడు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కప్పల నరేష్ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు వీరనంద శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**– 42 రోజుల సమ్మె విజయవంతానికి సహకరించిన వారికి అభినందనలు – సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు**



అనంతపురం, మేజర్ న్యూస్ : అంగన్వాడీలకు తెలంగాణా ప్రభుత్వం కంటే మెరుగైన వేతనాలు ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి అమలు చేయలేదు. సుదీర్ఘ కాలపు సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలనైనా తూచ తప్పకుండా అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యల పరిష్కారం. కోరుతూ అంగన్వాడీలు జిల్లాలో 42 రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెవిజయవంతం కావడానికి సహకరించిన ప్రజలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, అధికారులు. న్యాయం చేయడానికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ మైదానంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిధిగా అతిధిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి,ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా కోశాధికారి టి. గోపాల్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ నాయకురాలు లలితమ్మ, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి. సావిత్రి, సిఐటియు ఆఫీస్ బేరర్స్ మన్నీల రామాంజినేయులు. కె. నాగభూషణం, సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజా, జిల్లా నాయకులు ఆర్వి.నాయుడు, వి.రామిరెడ్డి, అచ్యుత్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి. సావిత్రి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూరి, ఎం.క్రిష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ అంగన్వాడీల నిరవధిక సమ్మె చరిత్ర సృష్టించిందన్నారు. 42 రోజుల పాటు వినూత్న రీతిలో ఐక్యమత్యంగా అంగన్వాడీలు చూపిన పోరాట పటిమ ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం చివరకు దిగిరాక తప్పలేదన్నారు. చర్చల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. తక్షణమే జిఓలు జారీ చేసి త్వరితగతిన ఆ ఫలాలు అంగన్వాడీలకు అందేలా చూడాలన్నారు. పోరాటాలకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు కష్టమొచ్చినా నష్టమొచ్చిన మేమున్నామంటూ సిఐటియు నాయకత్వం అండగా నిలిచిందన్నారు. జిల్లా నుంచి రాష్ట్ర, కేంద్ర నాయకత్వం వరకు అంగన్వాడీల పక్షాన పోరాడారని, ఆ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలస్యంగానైనా స్పందించి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి స్పందించినందుకు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వివిధ మండలాల నాయకులు శివశంకర్, పోతులయ్య, నాగేంద్ర, రమేష్, లోకేష్, మల్లికార్జున, ఆటో యూనియన్ నాయక్ నాయకులు ఆజాంబాషా, ఆది, సురేష్, చంద్రశేఖర్ అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జమున, నాయకులు పాతక్క, మేరి, ధనలక్ష్మి, రేష్మా, కాత్యాయని, అరుణ. శ్రీదేవి పాల్గొన్నారు.

# నమ్మి ఓటేస్తే ప్రజలపై భారాలు..

## – జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రజలు ఎంతో నమ్మకంతో ఓటు వేసే సీఎం అయిన తర్వాత జగన్ పన్నుల పెంచి ప్రజలపై భారాలు మోపారాని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత విమర్శించారు. ఆదివారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 8వ డివిజన్ రాణి నగర్ నందు 21వరోజు మహిళలతో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలతో మమేకమై మాట్లాడుతూ జగన్ మాయమాటలు నమ్మి ఓటు వేసినందుకు రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని కనుక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అన్నిరంగాలు పురోగమించాలంటే జనసేన టీడీపీ ప్రభుత్వ స్థాపనతోనే సాధ్యమవుతుందన్నారు. ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో లోని ముఖ్యంశాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేళ రూపాయలు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు 20లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ జన్మదిన వేడుకలు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఘనంగా కొత్తపల్లి జయప్రకాష్ జన్మదిన వేడుకలు పుట్టపర్తి నియోజకవర్గం సత్యసాయి జిల్లా కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు గారి జన్మదిన సందర్భంగా వారికి పూలమాలవేసి దృశ్యాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మా ఆత్మీయ సోదరుడు జన్మదిన సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులు శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అలాగే ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు పల్ల వెంకటేష్ వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అపోహలొద్దు.. కందికుంటనే అభ్యర్థి..



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం పాత్రి కేయుల సమావేశాన్ని మండల కన్వీనర్ సి. యం కొండయ్య ఆధ్వ ర్యంలో నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది ఆగంతకులు ఇష్టానుసారంగా బురదల్లే విధంగా కదిరి నియోజవర్గం తెలుగుదేశం అభ్యర్థి మార్చినట్లు దుష్ప్ర చారం చేస్తున్నారని, ఈ విషయంలో కార్యకర్తలు, నాయ కులు,ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నూటికి నూరు శాతం కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కదిరి పర్యటనలో భాగంగా కదిరి నియోజవర్గం అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గెలిపించాలని కదిరి సభలో ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజాక్షే త్రంలో కంది కుంటను నేరుగా ఎదుర్కోలేక ఇటువంటి చౌకబారు రాజకీయాలను చేస్తున్నారని, ఆయన మండిపడ్డారు. ఇటువంటి వారికి తగిన సమాధానం చెప్పాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెదేపా అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయ కులు తమ తమ పరిధిలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిం చాలని రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అవినీతి,అక్రమార్కుల పాలనకు చరమగీతం పాడేందుకు సమిష్టిగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా సోమవారం కురుమా మిడి పంచాయితీ పాయకట్టు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, దాసిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ వీరాం జనేయులు నాయక్, ఎస్.చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షుడు రమేష్, గంగా ధర్, గోపాల్ నాయక్, కృష్ణా నాయక్, నాగరాజు ,లోకేష్, ఈశ్వర్ రెడ్డి, యూనస్, సోమ యాలపల్లి రవి, నరసింహులు,స్థానిక నాయ కులు, ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.

## జిల్లా వాల్మీకి అసోసియేషన్ ఎస్టి పునరుద్ధరణ నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక రుద్రంపేట లో ఉన్న వాల్మీకి భవన్ లో వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ అంశంపై ఆదివారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బేతం సూర్యనారాయణ, రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట ముక్క రన్న ,జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కొత్త పల్లి సురేష్ గారు,శ్రీ జూటూరు రమేష్ , రేనాటి శ్రీ నివాసులు,



చంద్రచర్ల హరి అడ్వకేట్ ,కక్కలపల్లి జయరాజ్ హాజరై మాట్లాడారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన వాల్మీకులు ఎస్టీ జాబితా సాధన కోసం అనేక ఏళ్లుగా పోరాడుతున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎస్టీ జాబితా కోసం వాల్మికులంతా ఐక్యమై పోరాడుదామని పిలుపునిచ్చారు. అందులో భాగంగా వాల్మీకి ఎస్టి పునరుద్ధరణ సంఘం అనంతపురం విభాగం కమిటీ నియామకం ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ గౌరవాధ్యక్ష, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిల్లా లక్ష్మీ నారాయణను ఎన్నుకున్నారు. తదుపరి పూర్తి స్థాయిలో కమిటీని, అనుబంధ కమిటీలుగా రైతువిభాగానికి,నిరుద్యోగ విభాగానికి,ఉద్యోగుల విభాగానికి, వివిధ కళాకారుల విభాగానికి నూతన కమిటీల ఎన్నుకున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను తెలియజేస్తామని రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు.

## 6న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే. రాజారెడ్డి**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
రైతు కార్మిక సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఏఐటియుసి నగర సమితి సమావేశం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమం పై చిత్తసుద్ధి లేదన్నారు.పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ సవరణలు చేసి యాజమాన్యాలకు అనుకూలమైన 4 లేబర్ కోడ్సును తీసుకువచ్చిందన్నారు,భారత దేశంలో ఒక కుటుంబం బతకాలంటే కనీసం 26 కావాలని లెక్కలు చెబుతుంటే ఇంతవరకూ అమలుచేయడంలేదన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో, హమాలీ, వీధి విక్రయదారుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు పూర్తిగా గాలికి వదిలేశారన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, జిల్లా కార్యదర్శి రాజు,నగర కార్యనిర్వహక అధ్యక్షులు శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, వేణు, శివ, నాగేంద్ర బాబు, నూరు, కృష్ణానాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ పరీక్ష

**– విద్యార్థులలో భయం వెళ్లగొట్టేందుకు మోడల్ పరీక్ష**

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో ని బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మోడల్ టెస్టుకు 500 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశా నికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శేషం మహేంద్ర అధ్యక్షత న నిర్వహించగా ముఖ్య అతి థులుగా ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లం రాజేంద్ర ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి, తెలుగు పండిట్ ధన శేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లజోడు పవన్ హాజరు కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్ష ను రాష్ట్రవ్యాప్తంగా విద్యా ర్థినీ, విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా మానసిక స్థైర్యాన్ని నింపడానికి మోడల్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు చాలా మందిలో భయం వెంటాడుతూ ఉంటుం ది. ఆ భయాన్ని పోగొ ట్టి విద్యార్థులు పరీక్షల ను టెన్షన్ కి గురికాకుం డా ప్రశాంతంగా పరీక్ష రాసే విధంగా ముంద స్తుగా ఇలాంటి పదవ తరగతి మోడల్ పరీక్ష లు పెట్టడం వలన విద్యార్థులలో భయం వెళ్లిపోతుందని తెలిపారు.

నేటి విద్యార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శశికుమార్, దుద్దిరెడ్డి, కిరణ్ , మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.